

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 105 విశాఖపట్నం, 31 జనవరి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఫిబ్రవరి 5 నుండి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుండటంతో ఈలోగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనుంది ప్రభుత్వం.. దీనికి సంబంధించి ఎప్పటి నుంచి సమావేశాలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చించింది. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి. అయితే ఎన్నికల దృష్ట్యా ఈసారి పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టనుంది సర్కార్. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో డిమాండ్లపై పెద్దగా చర్చ కూడా జరిపే అవసరం ఉండదు. అందుకే మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తే సరిపోతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన డిమాండ్లపై బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది.

మరోవైపు వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాలే చివరి సమావేశాలు కావడం విశేషం. మళ్లీ కొత్త సర్కార్ కొలువుదీరిన తర్వాత సమావేశాలు

(మిగతా 2లో)

## విడుదల కానున్న ఐదో జాబితా.. వైసీపీ నేతల్లో గుబులు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పలు పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ ఇంచార్జీల మార్పులపై సీఎం జగన్మోహన్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇంచార్జీల మార్పులతో ఐదో జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాడేపల్లిలోని సీఎంవో నుంచి పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపు వచ్చింది. నియోజకవర్గ ఇంచార్జీల మార్పులపై చర్చించేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యేలను సీఎం తాడేపల్లికి పిలిపించారు. దీంతో సీఎం క్యాంప్ ఆఫీస్ కు నేతలు క్యూ కట్టారు.

ఇంచార్జీల మార్పుల్లో భాగంగా సీఎం జగన్ ఇప్పటికే 59 అసెంబ్లీ స్థానాలు, 9 ఎంపీ స్థానాల అభ్యర్థులను మార్చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ వైసీపీలో ఇంచార్జీల మార్పుల వల్ల వర్గ విభేదాలు భగ్గుముంటున్నాయి. ఇప్పటి వరకు తాము నాయకుల కోసం కష్టపడి పని చేశామని కాని కొత్తగా వచ్చే వారి దగ్గర ఉండాలంటే కష్టంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సీఎంవోకి వచ్చిన వారిలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీశ్, మంత్రి ఉష శ్రీ చరణ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆదాల ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సారి ఎంత మందిపై వేటు పడుతుందోనని సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నారు.

## మహాత్మా గాంధీకి సీఎం జగన్, మంత్రి అమర్నాథ్ ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండ్రోజుల్లో చంద్రబాబు-పవన్ భేటీ! టీడీపీ-జనసేన సీట్లపై ప్రకటన?



ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ కు సమయం దగ్గరపడుతోంది. ఓవైపు అధికార వైసీపీ ఇన్ ఛార్జ్‌ల మార్పులు చేర్పులతో అభ్యర్థుల్ని రెడీ చేసేస్తోంది. అదే సమయంలో వైసీపీకి వ్యతిరేకంగా జట్టు కట్టిన టీడీపీ-జనసేనలో మాత్రం ఆ ఊపు కనిపించడం లేదు. సంక్రాంతికే సీట్ల పంపకాలు పూర్తి చేసి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల చేస్తామని చెప్పినా అది సాధ్యం కాలేదు. అంతే కాదు ఆ తర్వాత చంద్రబాబు ఏకపక్షంగా మండపేటలో పోటీ చేస్తామని చేసిన ప్రకటనతో గ్యాప్ పెరిగింది.

దీంతో రిపబ్లిక్ డే రోజు అసంతృప్తి వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్ .. తాము కూడా రాజోలు, రాజానగరం సీట్లలో పోటీ చేస్తామనే పోటీ ప్రకటన చేశారు. దీంతో ఇరు పార్టీల మధ్య ఉన్న గ్యాప్ బయటపడింది. ఈ నేపథ్యంలో నాలుగు రోజులుగా గుంభనంగా ఉంటున్న ఇరు పార్టీల అధినేతలు.. ఇప్పుడు మరోసారి భేటీ కావాలని నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల్లో వీరిద్దరి భేటీ ఉండే అవకాశం ఉంది. ఇరు పార్టీలు పోటీ చేసే స్థానాలపై ఇప్పటికే పలు చోట్ల క్లారిటీ వచ్చేసినా ఇంకొన్ని స్థానాలపై మాత్రం ఫైనల్ చర్చలు జరగాల్సి ఉంది.

దీంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మరోసారి భేటీ అయి సీట్ల పంపకాలపై

(మిగతా 2లో)

## బిహార్‌లో ఈడీ సోదాలు.. లాలు, తేజస్వీలపై కొనసాగుతున్న విచారణ



పాట్నా, జనవరి 30: బిహార్‌లో పొలిటికల్ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బిహార్ మాజీ డిప్యూటీ సీఎం, లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వి యాదవ్ ఈడీ విచారణకు హాజరయ్యారు. ఉద్యోగాల కోసం భూ కుంభకోణం కేసుకు సంబంధించి ఈడీ విచారణకు హాజరయ్యారు తేజస్వి. ఈ సందర్భంగా ఆర్జేడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈడీ కార్యాలయం దగ్గరకు చేరుకున్నారు. మరోవైపు లాలూ, ఆయన కుటుంబ సభ్యులపై ఈడీ విచారణను ఆర్జేడీ తీవ్రంగా ఖండించింది. నిన్న లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఈడీ సుమారు తొమ్మిది గంటల పాటు విచారించింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ కోసం ఫిబ్రవరి 9న హాజరు కావాలని అమిత్ కత్యాల్, రబ్రీ దేవి, మీసా భారతికి PMLA కోర్టు నోటీసులు జారీ చేసింది. లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వేమంత్రిగా ఉన్న 2004, 2009 మధ్య కాలంలో జరిగిన ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్‌లో ఆయన ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఈ కేసులో లాలూతో పాటు అప్పటి రైల్వే జనరల్ మేనేజర్ పేరు ఛార్జ్‌షీట్‌లో ఉంది. అప్పట్లో పొందిన భూములను లాలూ ప్రసాద్ యాదవ్ తన భార్య రబ్రీ దేవి, కుమార్తె మిసా భారతికు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో లాలూ ప్రసాద్, రబ్రీ దేవి, వారి కుమార్తె మిసా భారతితో పాటు మరో 13 మందిపై సీబీఐ గతేడాది అక్టోబర్‌లో చార్జీషీట్ దాఖలు చేసింది. రైల్వేలో ఉద్యోగానికి బదులుగా భూమిని లంచంగా తీసుకున్నారనే ఆరోపణలపై సీబీఐ విచారణ జరుపుతోంది. అదే సమయంలో మనీలాండరింగ్ కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. సింగపూర్‌లో ఉన్న లాలూ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య, తన తండ్రితో ఈడీ వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. ఆయనతో పాటు ఏ సహాయకుడిని అనుమతించకుండా అమానవీయ

(మిగతా 2లో)

## ఫిబ్రవరి 1 నుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ..
## 6,000 పోస్టులకు త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్




అమరావతి, జనవరి 30: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలను ఒకేసారి కాకుండా.. విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్‌కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత10-15 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తుల స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మొత్తం 6వేల పోస్టులను డీఎస్సీలో భర్తీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం వెనువెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. మొదట టెట్ నిర్వహించి, ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సీ పరీక్ష నిర్వహించనున్నారు. కాగా డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందనే విషయం తెలిసిందే. ఈసారి టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.

విడివిడిగా టెట్, డీఎస్సీ పరీక్షలు

ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్-2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్నవారు మాత్రమే టెట్ రాసేందుకు అర్హులు. స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో 40 శాతం అర్హత మార్కులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని ఈ ఒక్కసారి మాత్రమే అనుమతిస్తామని,

(మిగతా 2లో)

## సార్వత్రిక ఎన్నికలపై అనకాపల్లి జిల్లా ఎస్పీ సమావేశం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్ పోలీసు అధికారులకు సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి అనకాపల్లి పట్టణం, పెంటకోట సమావేశ హాలు నందు జిల్లా ఎస్పీ ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై 2వ విడత శిక్షణా తరగతులు నిర్వహించారు.

శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా పలు అంశాలను ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ, విధి విధానాలు, ఎన్నికల నియమ నిబంధనలు, ప్రవర్తనా నియమావళి, ఎలక్షన్ సంబంధిత చట్టాలు మరియు నేరాలు, అక్రమ ఆయుధాలు, గంజాయి, మద్యం, నగదు మరియు ఇతర వస్తువు సీజు చేయు ప్రక్రియ, సమస్యాత్మక/అతి సమస్యాత్మక ప్రాంతాల సమాచారం, అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసులకు ఉన్న సందేహాలను ఎస్పీ గారు నివృత్తి చేసారు.

రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికా బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటినుండి ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీసు

(మిగతా 2లో)

## సంఘ సేవకుడు వీర్రాజుకు సంఘమిత్ర పురస్కారం





**ముంచింగిపుట్టు, (విశాఖ సమాచారమ్):** సీనియర్ పాత్రికేయుడు, చైతన్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బోనం వీర్రాజుకు 'సంఘమిత్ర' జాతీయ పురస్కారం లభించింది. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సతీమణి నందమూరి లక్ష్మీపార్వతి చేతులు మీదుగా ఈ బహుమతిని అందుకున్నారు. సామాజిక సేవ చేసినందుకు గాను వీర్రాజుకు ఈ గుర్తింపు దక్కింది. ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఈ పురస్కారాన్ని బహుకరించింది. ఉత్తరాంధ్రలో ఈ అవార్డుకు ఇద్దరు ఎంపిక కాగా వారిలో వీర్రాజు ఒకరు. వీర్రాజు మారుమూల ఏజెన్సీ మండలం ముంచంగిపుట్టు కేంద్రంగా గత ఇరవై ఆరేళ్లుగా పాత్రికేయునిగా సేవలందజేస్తున్నారు. ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, విశాఖ సమాచారమ్‌లో పనిచేసిన వీర్రాజు స్థానికులకు పెదబాబుగా సుపరిచితులు. రచయిత, నాటక రంగంలో కూడా విభిన్న పాత్రలల్లో రాణించి స్థానికంగా చెరగని ముద్ర వేసుకున్నారు.

## టీడీపీపై విజయసాయి విసుర్లు



వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి విపక్ష టీడీపీపై మరోసారి ధ్వజమెత్తారు. టీడీపీ పతనం స్పష్టంగా తెలుస్తోందని ట్వీట్ చేశారు. "ఈ ఫిబ్రవరి తర్వాత రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం సున్నా. ఆ తర్వాత లోక్ సభలోనూ సున్నా. చరిత్రలో తొలిసారిగా టీడీపీకి

(మిగతా 2లో)



## (మొదటి పేజీ తరువాయిలు)

### ఫిబ్రవరి 5 నుండి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

జరగనున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలపై అన్ని శాఖల నుంచి ఆర్థిక శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. బడ్జెట్‌పై సీఎం జగన్ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు.

అసెంబ్లీ సమావేశాలకంటే ముందుగానే ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం..

అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానుండటంతో ఎమ్మెల్యేల అనర్హతపై ఈలోగానే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు అనర్హతకు సంబంధించి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 29న తన ఎదుట హాజరై వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని కోరారు. దీంతో వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, టీడీపీ రెబల్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌లు స్పీకర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం, మద్దాలి గిరిధర్‌లు హాజరుకాలేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కూడా తీసుకోవడంతో ఇక స్పీకర్ నిర్ణయమే మిగిలింది. దీంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికంటే ముందే ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

### రెండ్రోజుల్లో చంద్రబాబు-పవన్ భేటీ! టీడీపీ-జనసేన సీట్లపై ప్రకటన?

తుది చర్చలు పూర్తి చేయబోతున్నారు. అనంతరం ఫిబ్రవరి మొదటివారంలో టీడీపీ, జనసేన పోటీ చేసే సీట్లపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ప్రకటన చేయబోతున్నారు. అనంతరం ఉమ్మడి మ్యానిఫెస్టో కూడా ఖరారు చేసి విడుదల చేసే అవకాశం ఉంది. ఆలోపు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూసుకునేందుకు ఇరు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. దీంతో చంద్రబాబు, పవన్ భేటీలో వీటిపైనా చర్చించనున్నారు.

### బిహార్‌లో ఈడీ సోదాలు.. లాలు, తేజస్విలపై కొనసాగుతున్న విచారణ

ప్రవర్తనను విమర్శించారు.

ఆమె తన నిరుత్సాహాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. "మా నాన్న ఆరోగ్య పరిస్థితి గురించి అందరికీ తెలుసు.. ఆయన ఒకరి సాయం లేకుండా నడవలేరు. అయినప్పటికీ, ఈడీ అధికారులు తమ కార్యాలయంలోకి సహాయకుడిని అనుమతించలేదు. "మా నాన్నకి ఏదైనా జరిగితే, నా కంటే దారుణంగా ఎవరూ ఉండరు. ఈరోజు మా నాన్నకు ఏదైనా జరిగితే సీబీఐ, ఈడీతో పాటు అందరూ బాధ్యత వహించాల్సి ఉంటుంది. సింహం (లాలూ) ఒంటరిగా ఉన్నంతమాత్రాన బలహీనమైనది కాదు" అని ఆమె అన్నారు.

### ఫిబ్రవరి 1 నుంచి టెట్ దరఖాస్తుల స్వీకరణ.. 6,000 పోస్టులకు త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్

తదుపరి జరిగే డీఎస్సీ పరీక్షలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018లో చివరిసారిగా డీఎస్సీ నిర్వహించారు. అప్పట్లో మొత్తం 7,902 పోస్టులకు ప్రకటన ఇచ్చారు. ఈ పోస్టులకు 6.08 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఎస్జీటీ పోస్టులకు కూడా బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించారు. దీంతో ఈ పోస్టులకు డీఎస్సీ, టెట్ కలిపి ఒకేసారి 100 మార్కులకు నిర్వహించారు. టీజీటీ వారికి ఆంగ్ల భాషలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అయితే ఈసారి మాత్రం టెట్, డీఎస్సీ పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో టెట్, డీఎస్సీ రెండింటికీ సకాలంలో పరీక్షలు జరుగుతాయో.. లేదోనన్న సందేహంలో నిరుద్యోగులు ఉన్నారు.

### టీడీపీపై విజయసాయి విసుర్లు

ఉభయ సభల్లో ఒక్క ఎంపీ కూడా మిగలరు. టీడీపీ ఇప్పుడు టి.డి.పి (ట్విన్ డెఫిసిట్ ప్రాబ్లం) సమస్యను ఎదుర్కొంటోంది. టీడీపీ నాయకత్వ లోటు, విశ్వసనీయత లోటుతో బాధపడుతోంది" అని విజయసాయిరెడ్డి వివరించారు.

### సార్వత్రిక ఎన్నికలపై అనకాపల్లి జిల్లా ఎస్పీ సమావేశం

ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, ఇతర శాఖల అధికారులు సిబ్బందితో సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు కృషి చెయ్యాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రింట్ చేసిన పోలీస్ డైరీ 2024 జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించి అధికారులకు అందజేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ ఆఫీసర్ అది రాజ్ సింగ్ రాణా ఐపీఎస్., అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, డీఎస్పీలు వి.సుబ్బరాజు, కె.వి.సత్యనారాయణ, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు గారు, ఇనస్పెక్టర్ లు లక్ష్మణ మూర్తి, చంద్ర శేఖర్, జిల్లాలోని ఇతర సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేక్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రీషియన్ కోర్సులో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఎలక్ట్రీషియన్ కోర్స్ లో ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా ఎస్. వి. ఎస్.ఎస్. దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10 వ తరగతి పాసై 15 సం. నుండి 45 సం.ల వయసు గలవారై ఉండాలన్నారు. మహిళా అభ్యర్థులు కూడా అర్హులేనని తెలిపారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టేషనరీ ఉచితముగా అందజేయ బడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించబడుననీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఆసక్తి గలవారు 7780275922 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై గ్లోబల్ సమ్మిట్

### బెంగుళూరులో ఇండియావుడ్ 2024




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఉడ్ వర్కింగ్, ఫర్నీచర్ ప్రొడక్షన్ టెక్నాలజీపై 'ఇండియావుడ్ 2024' ఫిబ్రవరి 22 నుంచి 26వ తేదీ వరకు జరగనుంది. ఇది ఇండియా వుడ్ 13వ ఎడిషన్. ఈ ప్రదర్శనలో 950 పైగా కంపెనీలు, 50 పైగా దేశాల నుంచి 75 వేలకు పైగా వాణిజ్య సందర్శకులు విచ్చేయనున్నారు. ఇది 75 వేల స్క్వేర్ మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతం. ఈ ఈవెంట్ తాజా ఆవిష్కరణలు, సాంకేతికతపై ఒక అవగాహన అందిస్తుంది. ఎన్నో నెట్‌వర్కింగ్ అవకాశాలను కూడా అందిస్తుంది.

ఇండియా వుడ్ 2024 అనేది ఈవెంట్ చరిత్రలో అతిపెద్దది. ప్రపంచంలో ఉన్న పరిశ్రమ నాయకులు, సాంకేతికత సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చుతుంది. ఇది నిపుణులు, ఆలోచనా నాయకుల నేతృత్వంలోని సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్యానెల్ చర్చల సమగ్ర లైనప్‌ను కలిగి ఉంది. అత్యాధునిక మెషినరీ, టెక్నాలజీ, మెటీరియల్స్, సామాగ్రి, ఫిట్టింగ్‌లు, హార్డ్‌వేర్, కాంపోనెంట్‌లు, పరిశ్రమ సేవలు కలవు.

## ప్రజలను మోసం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశంలో 99.9శాతం హామీలు ఇచ్చి నెరవేర్చక ప్రజలను మోసం చేసిన ఘనత సైకో జగన్ మోహన్ రెడ్డిదే అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం లో వెలుగు ఉద్యోగులకు 65శాతం జీతాలను పెంచామని అని, ఇప్పుడు ఒక్క శాతం జీతాలను వైకాపా ప్రభుత్వం పెంచలేదని అన్నారు.డ్వాక్రా వ్యవస్థ సృష్టించి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్ర బాబు నాయుడుదే అని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జగన్ రెడ్డి వెలుగు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. ఒక్క అవకాశం అనీ జగన్ మోహన్ రెడ్డి ప్రజలతో పాటు ఉద్యోగస్తులను కూడా మోసం చేశాడని ఆరోపించారు. మంగళవారం స్థానిక, నెహ్రూ చౌక్ జంక్షన్ లో దీక్ష చేపట్టిన జిల్లా వెలుగు ఉద్యోగుల నిరసన దీక్షలో మాజీ శాసనసభ్యులు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు పాల్గొని వారికి మద్దతు తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను మరచి మోసం చేసాడని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే వెలుగు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రానికీ భవిష్యత్తు కావాలంటే రాష్ట్రం నుండి జగన్ మోహన్ రెడ్డిని తరిమి కొట్టాలని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గం వారు సంతోషంగా లేరని అన్నారు.మన పిల్లల భవిష్యత్తుల కోసమైనా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆళ్ళ రామచంద్రా రావు, బోడ్డేడ దేవయ్య, గైపూరి త్రినాధ్, దొడ్డి సంతోష్ లు పాల్గొన్నారు.

## బి జె పి బలోపేతానికి గ్రామాలలో విస్తృత పర్యటన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం నియోజకవర్గ ము లో బిజెపి బలోపేతానికి విస్తృత పర్యటన చేస్తున్న కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు ప్రోత్సాహంతో పార్వతీపురం నియోజక వర్గము బిజెపి కన్వీనర్ సొండి సంజీవి మాస్టారు జమదాల, లక్ష్మీపురం, గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్ళి పనులు చేస్తున్న ప్రజలను కలసి మాట్లాడారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికే సాధ్యమని, అందువలన మన రాష్ట్రములో ఒకసారి, కేంద్రంలో మరొకసారి బిజెపిని గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందని సొండి సంజీవి మాస్టారు ఉద్ఘాటించారు.ఈ క్యాంపులో పాల్గొన్న బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బేత నాగభూషణం మోదీ గారి 9 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాల గురించి వివరిస్తూ, ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్, విశ్వకర్మ యోజన కు చెందిన దరఖాస్తులను సేకరించారు. పెద బొండపల్లి లో బూత్ కమిటీలను వేస్తూనే గ్రామంలో ఉన్న ప్రముఖులను నూతనంగా పార్టీలోనికి ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి విస్తారక్ భూపతి రావు, ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందేలా చర్యలు చేపట్టాలి



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** కెయస్ఆర్ పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష ( జెఏఎస్-2) కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మంగళవారం తనిఖీ చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద వైద్య సేవలు వినియోగించుకున్న వారి ఆరోగ్య వివరాలు, నిర్వహించిన పరీక్షలు,వారకి అందజేసిన చికిత్స వివరాల పై ఆరా తీసి నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. స్పాట్ సర్వే ద్వారా అక్కడ శిబిరంలో కొత్తగా ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని ఎంతమందిని గుర్తించారు ఆరా తీశారు. జెఏఎస్ కార్యక్రమంలో ఉన్న అన్ని శాఖల సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో ప్రజలు పూర్తి స్థాయిలో వైద్య సేవలు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. వైద్యులు సూచించిన రిఫరల్స్ కు దిశా నిర్దేశనం చేసి సంబంధిత ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందేలా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పిఎస్.ప్రభుతేజ, ఈఓపిఆర్డి కె.కె.కుమారవర్మ,హెచ్ఎం శ్రీదేవి,ఎంపిటిసి యాళ్ళ. వెంకటరమణ,స్పెషలిస్ట్ వైద్యులు,పంచాయతీ సెక్రటరీ బి. కామేశ్వర రావు,ఈఓ సూర్యనారాయణ,వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది,ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వైయస్ఆర్ ఆసరా 4వ విడతలో మహిళలు సంబరాలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పరిధిలో నేడు నిర్వహించిన వైయస్ఆర్ ఆసరా 4వ విడత సంబరాలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి వేలాదిమంది మహిళా మణులు అపూర్వస్వాగతం పలకడం జరిగింది. వైయస్ఆర్ ఆసరా 4వ విడత ప్రారంభం కార్యక్రమం నేడు వెంకంపేట ప్రాంగణంలో జరగ్గా వేలాది మంది అక్కా చెల్లెమ్మలు పాల్గొని, సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి కి మద్దతుగా నిలవడంతో పాటు తమని సొంత సొదరుడిలా, తోబుట్టువులా చూసుకుంటున్న జగన్ కే తమ పూర్తి మద్దతు అని ఎమ్మెల్యే ద్వారా తెలియచేస్తూ ఇరువురిని ఆశీర్వదించడం జరిగింది.వైయస్ఆర్ ఆసరా నాలుగువ విడత సంబరాలు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ మండలం పరిధిలో మొత్తం 1154 సంఘాలకు గాను అందులో గల మొత్తం 12,632 మంది సభ్యులకు మొత్తం 4 విడతలుగా రూ. 24.31 కోట్లు విడుదల చేయడం జరిగింది అని నేడు ఈ 4 వ విడత క్రింద 6.9 కోట్లు రూపాయలు అక్కా చెల్లెమ్మలు ఖాతాల్లో జమ అవుతాయని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి నాగమణి, ఏఎంసీ చైర్పర్సన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథరావు, బంకురి రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మి రమేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు భీమవరపు కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎంపిడిఓ, ఏపీఎం, వెలుగు సిబ్బంది, లబ్ధిదారులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

బుధవారం 31-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి ఉ. 08.13 |
| నక్షత్రం | : హస్త రా. 10.111 |
| వర్జ్యం | : లేదు |

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఫేర్వెల్ డే కార్యక్రమం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఫేర్వెల్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సమగ్ర శిక్షా ఏ పీ సి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులు బాగా చదివి, అందరూ 100% రిజల్ట్ సాధించాలి . అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థినులు త్రిబుల్ ఐటీ సీట్లు సాధించాలని అన్నారు. సమగ్ర శిక్షా జి సి డి ఓ శ్రీమతి కాలేషా బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది ఆ టాలెంట్ ని వెలికి తీయాలని, దానితోపాటు చదువులలో రాణించాలని, ఇష్టపడి, కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థినులను ఉద్దేశించి చెప్పారు.ఈ కార్యక్రమానికి పత్రికా విలేకరులు కూడా పాల్గొన్నారు.విద్యార్థినులు ప్రదర్శించిన డాన్స్ కార్యక్రమాలు బాగున్నాయని ప్రశంసించడం తోపాటు డాన్స్ బాగా చేసిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని దీపికని అభినందిస్తూ పత్రికా విలేకరులు బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థినులు మాట్లాడుతూ ఇక్కడ చదువుకునే అవకాశం వచ్చినందుకు చాలా గర్వంగా ఉంది. తప్పకుండా మంచి రిజల్ట్ ఇవ్వడానికి కృషి చేస్తాము అని అన్నారు.విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి,సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎంవిఆర్‌ని కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) ను రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి మంగళవారం రాత్రి ఎం వి ఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ఎంవిఆర్ ను కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే పార్టీ తగిన గుర్తింపునిస్తుందని సూచించారు. శ్రీధర్ కాంగ్రెస్ నేత మీసాల సుబ్బయ్య , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం వి ఆర్ అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు నగరంలో ప్రాంతీయ జాబ్ మేళా/ పాల్గొంటున్న 82 పారిశ్రామిక, వ్యాపార సంస్థలు

## నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం

**విజయనగరం:** నగరంలోని గాజులరేగ వద్ద వున్న సితం ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల నిరుద్యోగ యువతకోసం ప్రాంతీయ జాబ్ మేళా బుధవారం జరగనుంది. వస్తువుల తయారీరంగం, సేవల రంగం, బ్యాంకింగ్, ఫార్మా, ఐ.టి., ఆటోమొబైల్, నిర్మాణ రంగం, రిటైల్ రంగం(జ్యుయెలరీ), మార్కెటింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో సుమారు 82 సంస్థలు యువతను రిక్రూట్‌మెంట్ చేసేందుకు వస్తున్నాయి. డా.రెడ్డీస్, అరబిందో ఫార్మా, డెక్కన్ ఫైన్ కెమికల్స్, రాంకీ, గ్లాండ్ ఫార్మా, హెటెరో వంటి ఫార్మా దిగ్గజ సంస్థలు యీ ప్రాంతీయ జాబ్ మేళాలో పాల్గొని నియామకాలు చేపట్టేందుకు సిద్ధంగా వున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.ఎస్.గోవిందరావు చెప్పారు. విజయనగరంతోపాటు పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన యువత ఈ జాబ్ మేళాకు తమ సర్టిఫికెట్లతో సహా హాజరు కావచ్చన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా నియమించనున్న ఉద్యోగ వివరాల కోసం తమ సంస్థ వెబ్‌సైట్ ద్వారా మరింత సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 31-01-2024


## పంచాక్షరీ మంత్రం

పరమభక్తుడొకడు సామాన్య మానవుల వలెనే పూలు, పళ్ళు, దీపం, ధూపం, నైవేద్యం, ఏమైనా స్తోత్రాలు చదివితే చాలు దేవుడు ప్రసన్నుడై వరాలిస్తాడనే నమ్మకంతో జీవితాన్ని గడుపుతూ ఉండేవాడు.

"త్రికరణ శుద్ధి" లేని పూజలకూ, "జనుల్లో జనార్ధనుడి" ని దర్శించలేని మనుషుల కూ భగవంతుడి చేయూత ఏమీ ఉండదని అందరికీ తెలియనట్లే అతడికీ తెలియదు. అతడి మనసులో ఎంతగానో అసంతృప్తి ఉండేది.

ఒక రోజున ఒక గొప్ప జ్ఞాని అయిన ఒక సాధువు వాళ్ళ ఊరికిరాగానే "ఏదైనా మంత్ర జపం సద్గురువు ద్వారా దీక్ష తీసుకుని చేయాలి" అని గతంలో ఎవరో చెప్పగా విన్న మాటలు గుర్తుకు వచ్చి ఎంతో ఆశగా వెళ్ళి దర్శనం చేసుకుని తన కోరిక వెల్లడించాడు.

ఆ సాధువు అంతా శాంతంగా విని "నేను అలా ఎవరికీ దీక్ష ఇవ్వను. కానీ నీ తపన చూస్తుంటే...." అంటూ ఉండగానే ఆ భక్తుడు ఆనందంతో సాష్టాంగపడ్డాడు.

"కానీ జప విధానం కొంచెం కష్టం. నీవు చేయగలవో.. లేదో...." అన్నాడా సాధువు.

"ఎంత కష్టమైనా సరే నేను చేయగలను.. మంత్రం ఫలిస్తే చాలు" అన్నాడు భక్తుడు ఆనందం ముప్పిరిగొనగా.

"విను ఐతే ! నేను చెప్పే మంత్రం పఠించనవసరం లేదు. కానీ రోజుకి తొమ్మిదిసార్లు ఎవరితోనైనా అనాలి .... అలా తొమ్మిది రోజులు...చెప్పాలి సరేనా, ఆ పంచాక్షరీ మంత్రం ఏమిటంటే........ "దేవుడున్నాడు"

భక్తుడు అయోమయంగా చూసాడు.. సాధువు చెప్పినది ఒక్క ముక్క కూడా అర్థంకాలేదు. ఎన్నెన్నో మంత్రాలనూ తాను విన్నాడు కానీ "ఇదేమిటి? పైగా పంచాక్షరీ మంత్రమట ఏమిటది!?

దేవుడున్నాడనే కదా రోజూ పూజలు చేస్తున్నది? మళ్ళీ ప్రత్యేకంగా ఆ మాట చెప్పేదేమిటి....? అదీ అందరికీ ....తనని అందరూ పిచ్చివాడి క్రింద జమకట్టరా" అని విచారంలో మునిగిపోయాడు.

"నన్నేమీ ప్రశ్నించ వద్దు...! మంత్రం ఫలించాలంటే తొమ్మిది రోజులు నేను చెప్పినట్లు చేసి, ఆ తర్వాత నాకు కనిపించు ..." అన్నాడా సాధువు.

ఎంతో విచారంగా ఇంటికి వెళ్ళాడు భక్తుడు. "సమయమూ, సందర్భమూ లేకుండా ఎవరితోనైనా 'దేవుడున్నాడు' అని ఎలా అనటం?" అని మధనపడ సాగాడు.

ఇంతలో అతని భార్య వచ్చి పక్కింటి వాళ్ళ గురించి ఏదో చాడీలు చెప్పబోయింది. ఇతను అప్రయత్నంగా అన్నాడు.. "దేవుడున్నాడు" అని. అంతే! ఆమె ఒక్క క్షణం తత్తరపడి మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది. ఇతనికి చాలా ఆనందం వేసింది.. ఆ వెంటనే అతనికేదో అర్థమైనట్టూ, కానీ ఇంకా సరిగా అర్థంకానట్లూ వింత భావనలు

ఏ మంచి కనిపించినా "దేవుడున్నాడు" 'మిమ్మల్ని చల్లగా చూస్తాడు' అనే అర్థం తోనూ, ఏదైనా చెడు కనిపిస్తే "దేవుడున్నాడు" 'అన్నీ గమనిస్తున్నాడు. తగిన శాస్తి చేస్తాడు' అనే అర్థంతోనూ, అన్యాయం జరుగుతోందని ఎవరైనా అంటే.. "దేవుడున్నాడు" 'తగిన విధంగా శిక్షిస్తాడు' అనే అర్థంతోనూ, పూజల విషయాలు వచ్చినప్పుడు "దేవుడున్నాడు" అని 'భక్తివిశ్వాసాలు' వ్యక్తపరుస్తూ అనేవాడు.

గడవనే గడిచాయి తొమ్మిది రోజులు. అన్ని సంఘటనలనూ నెమరువేసుకుంటూ సాధువు దగ్గరికి వెళ్ళాడు భక్తుడు.

సాధువు "నువ్వెప్పుడు, ఎవరితో రోజుకి ఎన్నిసార్లు అన్నావనే వివరాలు నాకఖక్కర్లేదు. నువ్వలా అంటూ నీవు గ్రహించిది ఏమిటో చెప్పు" అన్నాడు.

నిశ్చేష్టుడైన ఆ భక్తుడు తేరుకుని ఇలా అన్నాడు. "దైవం సర్వాంతర్యామి. అంతటా వున్నాడు. సర్వజ్ఞుడు. అతనికి తెలియనిదీ, మనం దాచగలిగేదీ ఏమీ లేదు. నిష్పక్షపాతంగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తాడు. దయాసాగరుడు."

అతనిని మధ్యలో ఆపి సాధువన్నాడు "ఇప్పుడు చెప్పు... నువ్వు దైవం నుంచి ఏం ఆశిస్తున్నావు?" అని.

తన్మయత్వంతో కళ్ళు మూసుకుని భక్తుడు అన్నాడిలా "ఎటువంటి పరిస్థితు ల్లోనూ నా మనసులోంచి దేవుడున్నాడనే భావం చెదరకుండా స్థిరంగా ఉండేలా చూస్తే చాలు!"

# లెప్రసీ పై 14 రోజుల పాటు అవగాహన సదస్సులు




**విజయనగరం:** మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కర్ రావు గారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించడము జరిగినది. ఈ సందరముగా జిల్లాకలెక్టర్ గారుఆదేశానుసారము కుష్టు వ్యాధి పై సందేశం చదివి ప్రతిజ్ఞ చేసారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కర్ రావు మాట్లాడుతూకుష్టు వ్యాధి నిర్మూలన పైవిస్రృత మైనప్రచారము చేయాలనీ తెలియచేసారు. ఈ స్పర్శకుష్టు వ్యాధి కార్యక్రమం జనవరి 30 వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు జరుగుతుంది అని ప్రజలలో కుష్టు వ్యాధి పై విస్రృత మైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివక్షత లేని సమాజం కోసం గ్రామ సభలలోప్రస్తావించాలని ఈ 14 రోజులు కూడా లెప్రసీ పై అవగాహనకార్యకలాపాలు గ్రామ సభ సమావేశాలలోనూ, గ్రామ మరియు పట్టణ ప్రాంతాలలో పాఠశాలలోనూ మతపరమైన స్థలాలలోనూ, స్వయం సహాయక బృంద సమావేశాలలోనూ ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతాయి అని తెలియజేశారు. అలాగే శరీరం పై ఎవరికైనా స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లైనా దగ్గరలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న వైద్యఆదికారిని కానీ వైద్య సిబ్బందిని కానీ సంప్రదించవలెను అని తెలియజేసారు. తరువాత వైద్య సిబ్బంది ,ఆషాకార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలి చేసి .మానవ హారములో వివక్షతను నిర్మూలిద్దాం గౌరవాన్ని స్వాగతిద్దాము. జిల్లా కలెక్టర్ ఇచ్చిన సందేశం చదివి ప్రతిజ్ఞ చేయడము జరిగినది.

ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. రాణి గారు, , ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. సూర్య నారాయణ గారు, జిల్లా న్యూక్లియర్ వైద్యఅధికారి డా. రామేశ్వరి ప్రభు, జిల్లా లెప్రసీ సిబ్బంది,వైద్య సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

## చిట్టివలస జెడ్ పి హెచ్ స్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న నాగోతి నాగమణి




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం చిట్టివలస తగరపువలస లో గల జడ్పిహెచ్ స్కూల్లో ఈ రోజు సాయంత్రం 4 నుండి 5 గంట వరకు తగరపువలసలో వున్న చిట్టివలస జెడ్పి హైస్కూల్లో గత ఏడాది పదవ తరగతి మొదటి మరియు రెండవ స్థానాల్లో పాస్ అయిన విద్యార్థులకు అభినందిస్తూ నగదు బహూకరించి మరియు వారి తల్లిదండ్రుల్ని సన్మానించారు అదేవిధంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల వార్ని అభినందిస్తూ మరి ముఖ్యంగా నాగోతి నాగమణి వచ్చే ఎన్నికలలో గెలిచినట్లు అయితే ప్రతి గవర్నమెంట్ పాటశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి నాగమణి వారి కార్యకర్తలు స్కూల్ ఉపాధ్యాయులు టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇ.వి.ఎం.ల గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విజయనగరం:** నెలవారీ తనిఖీల్లో భాగంగా నెల్లిమర్లలోని జిల్లాస్థాయి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. భవనంలోని షట్టర్లకు వేసిన సీళ్లను పరిశీలించారు. సి.సి.టివి మోనిటర్లను పరిశీలించి లోపల వున్న ఇ.వి.ఎం. యంత్రాల పరిస్థితిని తెలుసుకున్నారు. సిసిటివిలకు సంబంధించి ఎక్కువ రోజుల ఫీడ్ అవసరం వుంటుందని, అందువల్ల అదనపు స్టోరేజీకోసం హార్డ్ డిస్కులు సిద్ధంచేసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్‌కు సూచించారు. ఈ పర్యటనలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, నెల్లిమర్ల తహశీల్దార్ ధర్మరాజు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో పుస్తక పఠనాశక్తిని పెంచేలా గ్రంథాలయాలలో సదుపాయాలను కల్పించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజలలో పుస్తక పఠనాశక్తిని పెంచేలా జిల్లాలోని గ్రంథాలయాలలో సదుపాయాలను ఆధునీకరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను కోరారు.

మంగళవారం మధ్యాహ్నం తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం సంస్థ పర్సన్ ఇన్ చార్జి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధ్యక్షతన ఆమె ఛాంబర్ లో జరిగింది. సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2023-24 సంత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి ఆమోదించారు. వివిధ ప్రభుత్వ గ్రాంటులు, గ్రంథాలయ సెస్ నిధులతో పుస్తకాలు, పత్రికల కొనుగోళ్లు, శాఖా గ్రంథాలయాల భవనాలకు మరమ్మత్తులు, అద్దెల చెల్లింపు, సిబ్బంది జీత భత్యాలు తదితర పద్దుల క్రింద అంచనాలతో ప్రతిపాదనలను రూపొందిచారు. జిల్లాలో శాఖా గ్రంథాలయాలు, గ్రామీణ గ్రంథాలయాలు లేని చోట్ల పుస్తక పంపిణీ కేంద్రాలు ఏర్పాటు, కేర్ టేకర్ ల నియామకానికి ఆమోదం తెలిపారు. పాఠకులు, విద్యార్థులకు అవసరాలు, అభిరుచులకు అనుగుణమైన పుస్తకాలను అందుబాటులో ఉంచి, మెరుగైన వసతులతో గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించి అందుకు అవసరమైన నిధులు కొరకు బడ్జెట్ లో ప్రతిపాదించాలని జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంసథ కార్యదర్శి వి.ఎల్.ఎన్.ఎస్ వరప్రసాద్, విద్య, పంచాయితీ, పయోజన విద్య, సమాచార పౌర సంబంధాల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో జగనన్న సియం అవుతారన్నది నిజం : అవంతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా సూపర్ యంపిపి మజ్జి వెంకట్రావు - బిర్బి నాయుడు ఆధ్వర్యంలో ఆనందపురం తర్లువాడ లో ఆసరా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఆసరా కార్యక్రమంకి విచ్చేసిన భీమిలి నేతకు సూపర్ యంపిపి మజ్జి వెంకట్రావు - బిఆర్బి నాయుడు గారు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు.

కార్యక్రమం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ జలజీవన్ మిషన్ అంచనా విలువ 46.23 లక్షలు రూ నిధులు తో తర్లువాడ పంచాయతీ లో ఇంటింటి కొళాయిలు నిర్మాణం కై అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేసారు.

జగనన్న వివక్ష చూపని పాలన ప్రజల్లో కి వెళ్ళడం జరిగింది అనడానికి నిదర్శనం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కి నేను వెళ్ళేటప్పుడు ప్రతిపక్ష నాయకులు చేయని మంచిని మాకు చేయకపోగా జగన్ బాబూ చేస్తుంటే ఓర్వలేక జగన్ డబ్బులు పంచుతున్నాడు అంటున్నారు.మరి వారి ప్రభుత్వం ఉన్నప్పుడు ఎందుకు మాకు ఇవ్వలేదు జగనన్న పంచుతున్నాడు గాని లంచాలు తో ప్రజలు సొమ్ము తింటున్నాడు అని ఎవరూ అనడం లేదు కదా అని ఆయన పాలనను మెచ్చుకోలుగా అన్నారు ఇది చాలు ప్రజలు దీవెనలతో సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు అనేది ఎంత నిజమో రాబోయే ఎన్నికల్లో జగనన్న ముఖ్యమంత్రి కావడం అంతే నిజమని మాట్లాడారు.

మహిళలు సాధకారికత కోసం మహిళలు అభ్యున్నతి కోసం మహిళలు అభివృద్ధి కోసం మహిళలు సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి ముందడు వేయలేదని మహిళలు పక్షాన నిలిచి వారికి అన్నింటా పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారుఅవంతి. కార్యక్రమంలోభాగంగా అవంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ నాడు ప్రతిపక్ష నేతగా జగనన్న అసెంబ్లీలో ప్రజలు పక్షాన గళం విప్పాలని చూస్తే చంద్ర బాబు నాయుడు బృందం గళం విప్పి ప్రజాసమస్యలపై అడగనీయకుండా ఆపేసారని ఇక్కడైతే మీరు నన్ను అనగలరు ప్రజాక్షేత్రం లో ప్రజలు వద్దకు వెళ్ళి వారి సమస్యలు అడిగి తెలుసుకుంటానని పాదయాత్ర లో ప్రతీ ఒక్కరి సమస్యలు విని నేను విన్నాను నేను ఉన్నాను అన్నమాట కు కట్టుబడి దేవుడి దయ తో ప్రజలు దీవెనలతో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక చంద్ర బాబు లాగా బూటకపు హామీలు ఇవ్వకుండా నవరత్న పథకాలు గడప గడపకు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా అవినీతి కి తావు లేకుండా గ్రామ సచివాలయంలో వాలంటీర్ల ద్వారా గడప గడపకు సంక్షోభం పథకాలు అందేలా చేసారని,అన్ని వర్గాలు తో పాటు నా యస్సి నా యస్టి నా బిసి నా మైనారిటీ అంటూ ప్రతీ బుడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమం ద్వారా అలాగే పదవుల్లో సముచిత స్థానం కల్పించడం చేసామని,మన వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ వాడకి వెళ్ళినా ఏ ఊరికి వెళ్ళినా ప్రజలకు మనం చేసే మంచి నాడు నేడు ప్రభుత్వ పాఠశాలల మౌళిక సదుపాయాలు తో నిర్మాణం - రైతున్నలకు రైతు భరోసా కేంద్రాలు - గ్రామ సచివాలయాలు - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - జగనన్న కోలనీలు ఇలా ప్రజలకు సేవలు అందించే ప్రతీ నిర్మాణాలు చేపట్టడం చేశామని.పేద పిల్లలు ఉన్నత విద్య కోసం జగనన్న విద్యా దీవెన - జగనన్న వసతి దీవెన - ఫీజు రీయింబర్స్మెంట్ పథకం - అమ్మ ఒడి - పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందివ్వడం చేశామని.గతంలో ఒక పథకం అందాలంటే వృద్దులకు పెన్షన్ లు అందుకోవాలన్నా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి మార్చి ఉదయం 6 గం లకు గడప గడపకు వెళ్ళి మన వాలంటీర్లు పెన్షలు అందించే నూతన పాలనకు శ్రీకారం చుట్టానని,మహిళా అక్కాచెల్లెళ్ళు కు డ్వాక్రా రుణమాఫీ - వైయస్సార్ ఆసరా - చేయూత అలాగే అన్ని కులాల మహిళలకు 45 సం నుంచి 60 సం లోపు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం చేసామని,అర్హత కలిగిన ఓ ఒక్కరు ఉండకూడదని ఈ మధ్య కాలంలో పలు కార్యక్రమాలు చేపట్టి జల్లెడ పట్టి సమస్యలు పరిష్కారం చేయడం చేసామని,ఉచిత వైద్యాన్ని గడప గడపకు అందేలా చేసామని,ప్రజలకు ఏమేమి చేయాలో అన్నీ ఈ నాలుగున్నర ఏళ్ళలో చేయడం చేసామని ఇంత చేసిన మనం వారికి ఏమి చేసామన్నది గడప గడపకు వెళ్ళి వారికి తెలియజేయాలని,అంతేకాక మళ్ళీ మీ బిడ్డ జగన్ మళ్ళీ వస్తేనే ఇవన్నీ మీకు గడప గడపకు లంచం లేకుండా నేరుగా మీకే అందుతాయని,లేదంటే టిడిపి ప్రభుత్వం పాలన లో మళ్ళీ మీరే లంచాలు ఇస్తూ నాయకులు జన్మభూమి కమిటీలు ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి ఎదురవుతుందని,ప్రచారం చేసి రాబోయే ఎన్నికలకు సిద్ధం అంటూ బలమైన నినాదాన్ని వాడ వాడలా ప్రచురితం చేయాలని ఇదే భీమిలి లో రెండు మార్లు నన్ను మీ చల్లని దీవెనలు తో గెలిపించారని,మూడో సారి కూడా ఇదే భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కు పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం అవంతి మహిళా అక్కాచెల్లెళ్ళు మధ్యకు వెళ్ళి వారికి అభివాదం చేస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని వారితో మాటాడారు.

అనంతరం మహిళా అక్కాచెల్లెళ్ళు కు 4వ విడత ఆసరా 10,43,93,489 కోట్లు రూ చెక్కును అవంతి చేతులు మీదుగా అందించారు.

ఇచ్చిన మాట ప్రకారం 4వ విడత కూడా ఆసరా తమ ఖాతాలో జమ చేయడం తో సంతోషం తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హొరెత్తించారు. బిఆర్బి నాయుడు సొంత నిధులు తో 3000 మందికి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును అవంతి చేతులు మీదుగా వడ్డించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - ఆనందపురం మండలం వైసిపి నాయకులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - కార్యకర్తలు అభిమానులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు పాల్గొన్నారు.

# పాదాలలో అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు..!ఈ లక్షణాలు ఏమాత్రం విస్మరించినా హార్ట్ అటాక్..స్ట్రోక్ ..జాగ్రత్త



శరీరంలో కొలెస్ట్రాల్ కొవ్వు రూపంలో పేరుకుపోవడం ప్రారంభించినప్పుడు, దానిని అధిక కొలెస్ట్రాల్ అంటారు. ఆరోగ్యకరమైన కణాల ఏర్పాటుకు కొలెస్ట్రాల్ అవసరం, అయితే, కొలెస్ట్రాల్ స్థాయి పెరిగేకొద్దీ, గుండె జబ్బుల ప్రమాదం కూడా వేగంగా పెరుగుతుంది. కొవ్వు పదార్థాలు, తక్కువ నిద్ర, ఊబకాయం, ధూమపానం మరియు మద్యపానం అధిక కొలెస్ట్రాల్ కారణాలు. కొన్నిసార్లు ఇది జన్యుపరమైనది కూడా కావచ్చు.

శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం మంచిది కాదు. ఇది హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాలను పెంచుతుంది. అంతేకాకుండా, కొరోనరీ ఆర్టరీ వ్యాధి మరియు స్ట్రోక్ ప్రమాదం కూడా పెరుగుతుంది. కొలెస్ట్రాల్‌లో మంచి మరియు చెడు కొలెస్ట్రాల్ అనే రెండు రకాలు ఉన్నాయి. చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరగడం వల్ల శరీరంలో అనేక రకాల లక్షణాలు కనిపిస్తాయి మరియు ఈ లక్షణాలు మీ పాదాలలో కూడా కనిపిస్తాయి.

అయితే, అధిక కొలెస్ట్రాల్ స్థాయి యొక్క లక్షణాలు చాలా మందిలో త్వరగా కనిపించవు, అందుకే దీనికి సైలెంట్ కిల్లర్ అని పేరు పెట్టారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిని రక్త పరీక్ష ద్వారా గుర్తించవచ్చు. అధిక బరువు మరియు శరీర కొవ్వు ఉన్నవారిలో కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఉంది. అయితే, మీ కాళ్లలో కొన్ని సంకేతాలు మరియు లక్షణాలు కూడా మీ కొలెస్ట్రాల్ అధికమైందని సూచిస్తున్నాయి. మీ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరిగిందని పాదాలలో కనిపించే సంకేతాలు మరియు లక్షణాలు ఏమిటో తెలుసుకోండి.

**పాదాలలో అధిక కొలెస్ట్రాల్ యొక్క లక్షణాలు :**

**చల్లని అరికాళ్ళు అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతం.**

మీ పాదాలు మరియు అరికాళ్ళు ఎల్లప్పుడూ చల్లగా ఉంటే, అది అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతం కావచ్చు. కొంతమందికి వేసవిలో లేదా ప్రతి సీజన్‌లో అరికాళ్లు చల్లగా ఉంటాయి, అలాంటి వారు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఇది అధిక కొలెస్ట్రాల్ స్థాయి సమస్య అని అవసరం లేకపోయినా, జలుబు, అరికాళ్ళు అనేక ఇతర సమస్యల వలన సంభవించవచ్చు. వైద్యులను సంప్రదించి కొలెస్ట్రాల్ స్థాయిని పరీక్షించుకోవడం మంచిది.

**పాదాల చర్మం రంగులో కనిపించే మార్పు**

అధిక కొలెస్ట్రాల్ ఉన్నప్పుడు, శరీర భాగాలకు రక్త ప్రసరణ కూడా తగ్గుతుంది. దీని కారణంగా, చర్మం రంగులో మార్పు కనిపించవచ్చు. పోషకాలు మరియు ఆక్సిజన్‌ను మోసుకెళ్లే రక్త ప్రవాహం లేకపోవడం వల్ల కణాలకు సరైన పోషకాహారం లభించకపోవడం వల్ల ఇది జరుగుతుంది. మీరు కాళ్ళను వంచినట్లయితే, చర్మం లేతగా కనిపించవచ్చు. అదే సమయంలో, మీరు దానిని టేబుల్‌పై వేలాడదీసినప్పుడు, చర్మం ఊదా లేదా నీలం రంగులో కనిపించవచ్చు.

**కాళ్లలో నొప్పి, కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా ఉందా?**

కొన్ని రోజులుగా కాళ్లలో నిరంతరాయంగా నొప్పి వస్తుంటే నిర్లక్ష్యం చేయకండి. కాళ్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడినప్పుడు, ఆక్సిజన్‌తో కూడిన రక్తం అవసరమైన మొత్తంలో శరీరం యొక్క దిగువ భాగానికి చేరదు. ఇది కాళ్ళలో భారం మరియు అలసట అనుభూతిని కలిగిస్తుంది. అధిక కొలెస్ట్రాల్ కారణంగా, కొంతమంది పాదాలలో మంటతో పాటు నొప్పిని కూడా ఫిర్యాదు చేస్తారు. చాలా సార్లు ఈ నొప్పి పిరుదులు, తొడలు మరియు కాళ్ళ వరకు వస్తుంది. నొప్పి రెండు లేదా ఒక కాలులో కూడా సంభవించవచ్చు. మీరు నడుస్తున్నప్పుడు, పరుగెత్తినప్పుడు లేదా మెట్లు ఎక్కినప్పుడు ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. నొప్పి విశ్రాంతితో వెళ్లిపోవచ్చు మరియు కదలికతో పునరావృతమవుతుంది, అటువంటి పరిస్థితిలో వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**అధిక కొలెస్ట్రాల్ యొక్క లక్షణాలు - రాత్రి కాళ్ళ తిమ్మిరి**

రాత్రి పడుకునేటప్పుడు పదే పదే కాళ్లలో తిమ్మిర్లు వస్తుంటే నిర్లక్ష్యం చేయకండి. ఇది అధిక కొలెస్ట్రాల్ వల్ల కూడా కావచ్చు. ఇది దిగువ అవయవాల ధమనులకు నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య రాత్రిపూట మరింత తీవ్రమవుతుంది, దీని కారణంగా నిద్రపోవడంలో ఇబ్బంది ఉంటుంది. అరికాళ్ళు, చీలమండలు, వేళ్లు, పాదాల కండరాలలో తిమ్మిరి సంభవించవచ్చు. మీ కాళ్లను మంచం నుండి వేలాడదీయడం లేదా కూర్చోవడం వల్ల తిమ్మిరి నుండి ఉపశమనం పొందవచ్చు. ఇది గురుత్వాకర్షణ శక్తిని కాళ్ళకు రక్త ప్రసరణకు సహాయపడుతుంది.

**అరికాళ్ళు లేదా పాదాలపై గాయాలు నయం కావు, అప్రమత్తంగా ఉండండి**

అరికాళ్లు మరియు పాదాలపై గాయం మానకపోతే, అది అధిక కొలెస్ట్రాల్ వల్ల కూడా కావచ్చు. చాలా సార్లు రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. గాయాలు చాలా నెమ్మదిగా మానడం లేదా చాలా రోజులు నయం కాకపోయినా, అధిక కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా కాళ్ళలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదని అర్థం. వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**అధిక కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి?**

కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యలను అధిగమించడానికి, మీరు క్రమం తప్పకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

మీరు మీ దినచర్యలో రోజువారీ వ్యాయామాన్ని చేర్చుకోవాలి.

కొలెస్ట్రాల్‌ను తగ్గించే అటువంటి ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోండి.

సంతృప్త కొవ్వును తగ్గించండి మరియు అసంతృప్త కొవ్వును తినండి. దీని కోసం ఆలివ్, పొద్దుతిరుగుడు, వాల్నట్ మరియు సీడ్ ఆయిల్ ఉపయోగించండి.

# జుట్టు రాలడం తగ్గించడానికి కరివేపాకు నూనె ఎలా తయారుచేయాలి? ఎలా వాడాలి



జుట్టు రాలడం అనేది చాలా మందికి సాధారణ ఆందోళన. మరియు దానిని సహజంగా పరిష్కరించడం అనేది జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ఒక సంపూర్ణమైన విధానం.

కరివేపాకు, సమృద్ధిగా ఉండే పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్లకు ప్రసిద్ధి చెందింది, ఇంట్లో తయారుచేసిన కరివేపాకు నూనెలో విలువైన పదార్థంగా ఉంటుంది.

కరివేపాకు హెయిర్ ఆయిల్ జుట్టు నష్టంతో పోరాడటానికి మరియు బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును ప్రోత్సహించడంలో మీకు సహాయపడుతుంది. వాటిని ఎలా తయారు చేయాలనే దానిపై దశల వారీ గైడ్ కోసం ఈ కథనాన్ని చూడండి.

**అవసరమైనవి:** 1 కప్పు తాజా కరివేపాకు, 1 కప్పు కొబ్బరి నూనె (లేదా ఆలివ్ ఆయిల్ లేదా బాదం నూనె వంటి ఏదైనా ఇతర క్యారియర్ ఆయిల్).

**సూచనలు :** ఏదైనా మురికి లేదా మలినాలను తొలగించడానికి కరివేపాకులను బాగా కడగాలి. కడిగిన ఆకులను గాలికి ఆరనివ్వండి, తేమ లేదని నిర్ధారించుకోండి. మీ జుట్టు రకానికి సరైన క్యారియర్ ఆయిల్‌ను ఎంచుకోండి. కొబ్బరి నూనె దాని పోషక లక్షణాల కారణంగా ఒక ప్రసిద్ధ ఎంపిక. కానీ ఆలివ్ నూనె లేదా బాదం నూనె కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

**కరివేపాకు నూనెను వేడి చేయండి:** ఒక సాస్పాన్లో, ఎంచుకున్న క్యారియర్ నూనెను తక్కువ నుండి మీడియం వేడి మీద వేడి చేయండి. నూనెలోని పోషక పదార్థాలను సంరక్షించడానికి వేడి సున్నితంగా ఉండేలా చూసుకోండి.

**కరివేపాకు జోడించండి:** నూనె వేడి అయ్యాక, ఎండు కరివేపాకును బాణలిలో వేయాలి. అప్పుడప్పుడు గందరగోళాన్ని, సుమారు 10-15 నిమిషాలు తక్కువ వేడి మీద నూనెలో చొప్పించండి.

వేడిని ఆపివేసి, నూనెను గది ఉష్ణోగ్రతకు చల్లబరచడానికి అనుమతించండి. కరివేపాకులను కలిపిన నూనె నుండి వేరు చేయడానికి మరియు మృదువైన ఆకృతిని నిర్ధారించడానికి నూనెను వడకట్టండి.

**వేరే బాటిల్ కు మార్చండి:** వేప నూనెను శుభ్రమైన, గాలి చొరబడని బాటిల్లో నిల్వ చేయండి. ఇది నూనె యొక్క శక్తిని కాపాడటానికి సహాయపడుతుంది.

**ఎలా వాడాలి:** కరివేపాకు నూనెను మీ స్కాల్ప్ మరియు హెయిర్‌కి అప్లై చేసి వృత్తాకార కదలికలలో సున్నితంగా మసాజ్ చేయండి. గరిష్ట ప్రయోజనాల కోసం చిట్కాలకు మూలాలు. మీ జుట్టు మరియు తలపై నూనెను కనీసం 30 నిమిషాల నుండి గంట వరకు లేదా రాత్రిపూట ఉంచండి.

**షాంపూతో శుభ్రం చేయి:** నూనెను తొలగించడానికి మీ జుట్టును తేలికపాటి షాంపూతో కడగాలి. అన్ని నూనెలు ప్రభావవంతంగా కొట్టుకుపోయాయని నిర్ధారించుకోవడానికి మీరు రెండుసార్లు షాంపూ చేయవలసి ఉంటుంది.

**రెగ్యులర్ ఉపయోగం:** సరైన ఫలితాల కోసం, ఈ కరివేపాకు జుట్టు నూనెను వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఉపయోగించండి. జుట్టు రాలడం మరియు మెరుగైన జుట్టు ఆరోగ్యం యొక్క సంభావ్య ప్రయోజనాలను అనుభవించడానికి స్థిరత్వం కీలకం.

# మలబద్ధకం నరకప్రాయంగా మారిందా, పాలలో ఇది కలుపుకుని తాగితే చాలు



ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో ఆయిలీ, మసాలా వంటి అనారోగ్యకరమైన ఆహార పదార్థాల సేవనం ఎక్కువ. అందుకే కడుపు సంబంధిత వ్యాధులు ఇక్కడే ఎక్కువగా కన్పిస్తుంటాయి. ఈ తరహా ఆహార పదార్థాల వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్.

జీవనశైలి సక్రమంగా ఉండటమే కాకుండా ఆహారపు అలవాట్లు కూడా బాగుండాలి. అప్పుడే ఆరోగ్యం ఉంటుంది. అలా కాకుండా జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తరచూ తీసుకుంటుంటే జీర్ణక్రియలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఫలితంగా కడుపులో సమస్య తలెత్తుతుంది. ఈ తరహ తిండి ఎక్కువగా తినేవారిలో మలబద్ధకం ప్రధాన సమస్యగా కన్పిస్తుంటుంది. అయితే కొన్న చిట్కాలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి చాలా సులభంగా బయటపడవచ్చు. మలబద్ధకం సమస్య ఉంటే ఆ వ్యక్తి జీవితం నరక ప్రాయంగా మారిపోతుంది. దినచర్యపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే రోజూ రాత్రి వేళ గ్లాసు పాలలో ఒక స్పూన్ నెయ్యి కలుపుకుని తాగాలి. పాలలో అన్నిరకాల న్యూట్రియంట్లు, నెయ్యిలో ఉండే కొవ్వు కారణంగా ఆరోగ్యంపై మంచి ప్రభావం పడుతుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది.

చాలామందికి ఎముకల్లో తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఈ సమస్య ఉన్నప్పుడు రాత్రి వేళ పాలలో నెయ్యి కలుపుకుని తాగితే కీళ్లలో లూబ్రికేషన్‌లా పనిచేస్తుంది. స్వెల్లింగ్, పెయిన్ దూరమౌతాయి. అదే సమయంలో మల బద్ధకం సమస్య కూడా తగ్గిపోతుంది. మీరు ఫిజికల్ యాక్టివిటీస్ ఎక్కువగా చేసేవారైతే స్టామినా అవసరమైతే పాలు-నెయ్యి కాంబినేషన్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ క్రమం తప్పకుండా తీసుకుంటే కొన్ని వారాల్లోనే మంచి ఫలితాలు చూడవచ్చు.

రోజూ రాత్రి వేళ పాలు నెయ్యి కలుపుకుని తాగితే ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. నిద్ర సరిగ్గా పట్టక ఇబ్బంది పడేవారికి ఇది మంచి సూచన. ఇలా చేయడం వల్ల రాత్రి వేళ 7-8 గంటలు మంచి సుఖమైన నిద్ర పడుతుంది.

# టీనేజ్ లోనే ముఖంపై ముడుతలు వస్తున్నాయా ?



చాలా మంది డ్రైఫ్రూట్స్ తినడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. కాజులు, కిస్ మిస్‌లు, బాదాంలు, వాల్ నట్స్‌లు తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు కల్గుతాయి. మెయిన్‌గా వీటిలో బాదంలను ఎక్కువ మంది తింటారు. దీన్ని నీళ్లలో నానబెట్టి తింటే మంచి ప్రయోజనాలు కల్గుతాయి. బాదాంలో విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్‌లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.

అదే విధంగా బాదాంను పొట్టును తీసేసి నీళ్లలో నానబెట్టాలి. చిన్న పిల్లలు రోజుకు ఐదు నుంచి ఆరు, పెద్దవాళ్లు, ఆరు నుంచి ఎనిమిది బాదాం తింటే ఆరోగ్యానికి బెనిఫిట్‌గా ఉంటుంది. దీంతో శరీరంలోని జీవక్రియ రేటులో వేగం పెరుగుతుంది. ఎముకలకు కావాల్సిన కాల్షియం పుష్కలంగా లభిస్తుంది.

చెడు కొలెస్ట్రాల్‌ను మన శరీరం నుంచి బైటకు పంపేలా చేస్తుంది. దీనిలో మాంగనీస్ అధికంగా ఉండటం వల్ల చిన్న వయసులోనే ముఖంపై ముడతలు రాకుండా చూస్తుంది. జుట్టును కూడా బలవర్ధకంగా చేయడంతో పాటు, టీనేజ్ లోనే తెలుపు వెంట్రుకలను రావడం అరికడుతుంది.

బాదాంలు ఎక్కువగా తినడం వల్ల ఇమ్యునిటీ పెరుగుతుంది. జీర్ణక్రియ కూడా వేగవంతమౌతుందని చెబుతుంటారు. పీరియడ్స్ సమయంలో మహిళల్లో పొత్తికడుపులో నొప్పిని, నీరసాన్ని కూడా బాదం దూరం చేస్తుంది.

# ఇలాంటి సమస్యలు ఉన్నవారు వెల్లుల్లికి దూరంగా ఉండాలి



వంటల్లో వెల్లుల్లి ప్రత్యేకమైన స్థానం ఉంది. అందరి ఇళ్లల్లో వెల్లుల్లి అనేది కామన్‌గా ఉండే వస్తువు. వెల్లుల్లితో ఉండే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. ఆయుర్వేదంలో కూడా పలు అనారోగ్య సమస్యల్ని తగ్గించడానికి వెల్లుల్లిని ఔషధంలా ఉపయోగిస్తారు. వెల్లుల్లితో ఎన్నో రోగాలకు చెక్ పెట్టొచ్చు.

జీర్ణ క్రియ సమస్యలు, కొలెస్ట్రాల్ తగ్గించడం, క్యాన్సర్ కణాలను నాశనం చేయడం, డయాబెటీస్ కంట్రోల్ చేయడం, కాలేయాన్ని రక్షించడం, శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడం ఇలా ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి.

అయితే వెల్లుల్లి అనేది అందరికీ మేలు చేస్తుందని చెప్పలేం. కొందరు వెల్లుల్లి తినక పోవడమే మంచి దని వైద్యులు చెబుతున్నారు. కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు వీలైనంత వరకూ వెల్లుల్లికి దూరంగా ఉండటం మంచిది. లేదంటే అలర్జీ సమస్యలు రావచ్చని చెబుతున్నారు.

హైపటైటిస్ ఉన్న వారు వెల్లుల్లి తినకపోవడమ మంచిది. ఇది తింటే హైపటైటిస్ రోగుల్లో వికారం లక్షణాలు పెరుగుతాయి. రక్త హీనతకు దారి తీస్తుంది. అదే విధంగా డయేరియాతో బాధ పడేవారు సైతం వెల్లుల్లి తినకూడదు.

కంటి సంబంధిత సమస్యలతో బాధ పడేవారు సైతం వెల్లుల్లికి దూరంగా ఉండాలి. గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా వెల్లుల్లి తక్కువగా తినాలి. అంతే కాకుండా రక్త పోటు సమస్య ఉన్నవారు, ఎక్కువగా చెమట పట్టేవారు కూడా వెల్లుల్లి తినకపోవడం బెటర్ అని నిపుణులు చెబుతున్నారు.

# అధికంగా కాఫీ తాగితే ఆరోగ్యానికి ప్రమాదం



ఎక్కువ మొత్తంలో కాఫీ తీసుకోవడం వల్ల తలనొప్పి, ఆందోళన, దడపుట్టడం, ఆ తర్వాత క్రమంగా గుండెపోటుకు కూడా కారణం కావచ్చని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా రోజుకు ఆరు కప్పుల కాఫీ తాగితే మెదడుకు సంబంధించిన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల తలెత్తే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.


రోజుకు రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే హాని కలుగుతుంది. ఎక్కువ కాఫీ గుండెకు మంచిది కాదు. కాఫీ నాడీ వ్యవస్థను ఉత్తేజపరచడంతో పాటు గుండెపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. అడ్రినలిన్ స్థాయిలను పెంచి ఆందోళనను కలిగిస్తుంది. కాఫీ ఎక్కవ తాగడం వల్ల నిద్రలేమికి దారితీస్తుంది. కెఫిన్ ఉన్న కాఫీని తాగడం వల్ల మీ మానసిక ప్రశాంతతకు భంగం కలగడంతోపాటు జీవక్రియ, శారీరక పనితీరుపై దుష్ప్రభావం చూపుతుంది.

చాలా మంది ఉదయాన్నే కప్పు కాఫీ తాగనది ఉండలేరు. అయితే.. కాఫీ ఉదయాన్నే తాగితే గ్యాస్ట్రిన్ విడుదలకు కారణమవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది కడుపులో ఉత్పత్తి చేసే హార్మోన్ వల్ల గ్యాస్ సమస్య ఏర్పడుతుంది. జీర్ణాశయం, జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనివల్ల కడుపులో వికారం, గ్యాస్, మంట లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఎక్కువగా కాఫీ తీసుకోవడం వల్ల రొమ్ములో చిన్న చిన్న గడ్డలు ఏర్పడే ప్రమాదం ఉంది. కాఫీ వల్ల శరీరంలో నీరు తగ్గుతుంది. ఇది ఆరోగ్యానికి, చర్మానికి, జుట్టుకు మంచిది కాదు.

అధిక కెఫిన్ తీసుకోవడం వల్ల కలిగే ఉద్దీపన ప్రభావాలు మీ గుండెను వేగంగా కొట్టుకునేలా చేస్తాయి. దీనివల్ల గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. దీంతోపాటు కాఫీ నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించి రక్తపోటును అమాంతం పెంచుతుంది. అందుకే గుండెపోటు, బీపీ ఉన్న వారు కాఫీకి దూరంగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు.

అధిక మోతాదులో కాఫీ తీసుకోవడం వల్ల ఏకాగ్రతను, ఆలోచనా శక్తిని తగ్గిస్తుంది. అడ్రినలిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయి బీపీని పెంచుతుంది. కాఫీ ఎక్కువ తీసుకోవడం వల్ల కడుపులో పుండ్లు ఏర్పడతాయి. కాఫీ కడుపులో ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది. కాఫీ బీపీని పెంచడమే కాకుండా కొన్ని సార్లు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాల్షియం గ్రహించే సామర్థ్యాన్ని కాఫీ తగ్గిస్తుంది.

# రోజుకు ఒక్క లవంగం ఆరగిస్తే



వంటింట్లో లభ్యమయ్యే అనేక రకాలైన వంట దినుసుల్లో లవంగాలు ఒకటి. వీటిని ఆరగించడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని న్యూట్రిషన్లు చెబుతున్నారు. మంచి ఆహారంలో లవంగాలు ఒకటని వారు అంటున్నారు.

ప్రతిరోజూ ఉదయాన్నే లవంగం తినడం వల్ల నోటిలో లాలాజలం పెరిగి జీర్ణశక్తి మెరుగవుతుంది. లవంగాలు తలతిరుగుడు, కడుపులో మంటలను కూడా తగ్గిస్తాయి. లవంగాలు తినడం వల్ల వయసు పైబడే వేగం కూడా తగ్గుతుంది. లవంగాన్ని నమలినప్పుడు వెలువడే సుగంధం, అందులోని యాంటీమైక్రోబియల్ గుణాలు నోటి ఆరోగ్యానికి దోహదపడతాయి. లవంగం నమలడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు నోటి దుర్వాసన తొలగిపోతుంది. నోరు తాజాగా ఉంచుతుంది.

ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి. జీర్ణశక్తిని పెంచడంతో పాటు, వ్యాధి నిరోధకశక్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. లవంగాలతో మలబద్ధకం తొలగడంతో పాటు, వీటిలోని అనాల్జెసిక్ గుణాల వల్ల ఇది సహజసిద్ధ నొప్పి నివారిణిగా కూడా పని చేస్తుంది.

లవంగాల్లోని హెపటో ప్రొటెక్టివ్ ప్రభావాలు కాలేయ ఆరోగ్యాన్ని పెంచుతాయి. కాలేయంలో కొత్త కణాల ఉత్పత్తిని పెంచడంతో పాటు, థైమాల్, యూజినాల్ మొదలైన చురుకైన కాంపౌండ్స్‌లో కాలేయంలోని విషాలను తొలగిస్తాయి.

## ఓటరు జాబితాపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తెదేపా నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గతుది ఓటరు జాబితాలోని అవకతవకలపై మాజీ శాసనసభ్యుడు టిడిపి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ పార్టీ కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టికు ఫిర్యాదు చేశారు. అలాగే అనకాపల్లి మండలం, పిసినికాడ పంచాయతీలో వైకాపా గ్యాంగ్ చేస్తున్న 80 ఎకరాల డి ఫారం పట్టా భూముల కబ్జాపై గ్రామ ఉప సర్పంచ్ బెజవాడ చంద్రకళతో కలసి జిల్లా కలెక్టర్ కీ టీడీపి నాయకులు పిర్యాదు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల సురేంద్ర, పోలారపు త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులకు తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డీఆర్ఓ బి. దయానిధి కెఆర్ సి సి ఎస్. డి.సి ఏ.మహేష్ స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 532 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంగీత సామ్రాజ్య చక్రవర్తి - త్యాగరాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అతనొక త్యాగబ్రహ్మ, నాదోపాసనా భగవత్ దర్శకుడు రామకృష్ణా నంద పరబ్రహ్మోపదేశికుడై మెరసినాడు కర్ణాటక సంగీత త్రయములో స్థానమందిన వాడు పుష్య బహుళ జనిత రామ షడాక్షరీ మంత్రో పాసకుడు రామబ్రహ్మ, సీతమ్మల తృతీయ పుత్రుడై పుట్టినాడు తంజావూరు, తిరువారూరు జనిత గిరిరాజ కవి దహిత్రుడు భారధ్వాజ గోత్రోద్భవ, త్రిలింగ వైదీకు కులాన వెలసినాడు కాకర్ల వంశోద్భవుడై త్యాగబ్రహ్మ నామాంకిత బాలుడు తెలుగు బ్రాహ్మణ వంశజనితుడు ఆపస్తంభ సూత్రుడు తల్లి నాటిన సంగీత బీజాంకురముల వెలసిన బాల భక్తుడు పిన్న వయసు పితృవియోగాన, ఉంఛవృత్తి నవలంబించినాడు ఇష్ట దైవ నామ పఠనాన శ్రీరామ దర్శనా భాగ్యమందిన వాడు "గిరిరాజసుతా తనయ" అని తాతను స్తుతించిన ఘనుడు శొంఠి వేంకటరమణయ్య సన్నిధిని సంగీతాభ్యాస నొనర్చినాడు 'నిధి చాల సుఖమా' నంచు రామ సన్నిధి సుఖమెంచినాడు భగవత్ ప్రేమకు సంగీతమే వారధని చాటిన వాగ్గేయకారుడు సంగీత రాగ తాళాలు భగవన్ లీల గానామృత సాధనాలని నాడు 'పంచరత్న కృతులు' ప్రపంచమునకందించిన సంగీత ప్రాజ్ఞుడు గిరవాటయిన రామ విగ్రహాలను 'ఎందుదాగినావో' నంచు సాధించినాడు నారదముని స్వయముగా అందించిన సంగీత రహస్యాల, 'స్వరార్ణవం' నొంది 'సాధించెనే' నను కృతి రచన పంచరత్న తృతీయమై నిలిపినాడు సంగీతోత్కృష్టమైన శంకరాభరణ 'స్వరగాగసుధారసం' రచించినాడు 'దివ్యనామ', 'ఉత్సవ సాంప్రదాయ' బృంద కీర్తనలు జగతికిచ్చినాడు 'ప్రహ్లాద భక్త విజయం, నౌకా చరిత్ర' మనే సంగీత నాటకాల సృష్టికర్త 'తెరతీయగరాదా' తెర తీయించి 'వేంకటేశ నిను సేవింప' నని పాడినారు 'రామేతి మధురం వాచ' మని రామనామ జప అనుభవ కృతులందించినారు అందుకే 'త్యాగరాజ స్వామిగా' జనహృది గెల్చి 'ఆరాధన' లందుకొనుచున్నారు రామభక్తి పారవశ్యమున సంగీత సామ్రాజ్య మేలి రామ సన్నిధి కేగినారు వారు అతని "స్వరార్ణవం", "నారదీయం" సంగీత రహస్యార్థ శాస్త్రాలు సంగీత సూచికలు ఆ కృతి, కీర్తనలు నాడు నేడు అజరామరమై హాయిగొల్పు సంగీత సాగర అలలు త్యాగరాజు ఆరాధనోత్సవాల సందర్భముగా వీరవతి కలంతో కెవి యస్ గౌరీపతి శాస్త్రి.

**గోపాలపట్నం, విశాఖపట్టణం**
**9502101502**

# గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం టిడిపితోనే సాధ్యం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకోసం, స్వచ్ఛమైన స్వరాజ్య స్థాపనకోసం యువత అడుగులు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. భీమిలి బీచ్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ పార్క్ వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి గంటా నూకరాజు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో దేశం ఉజడేటప్పుడు దేశానికి స్వాతంత్ర్యం రప్పించి పౌరులకు స్వరాజ్య సుపరిపాలన అందించాలన్న ఏకైక లక్ష్యంతో అవిశ్రాంతంగా అహింసా పోరాటం చేశారని అన్నారు. దేశంలో ఉండే యువతను చైతన్య పరచి దేశం ఏమి కోల్పోతుందో గ్రామ గ్రామానికి తిరిగి వివరించడంలో గాంధీజీ నైపుణ్యం ఎనలేనిదని అన్నారు. బాపూజీ స్ఫూర్తితో నాడు ఎంతోమంది బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయుటకు ముందుకు వచ్చారని అన్నారు. అహింసా సిద్ధాంతంతో కొందరు, హింసతోనే స్వాతంత్ర్యం ఫలిస్తుందని మరికొందరు వేర్వేరు రకాలుగా ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించారని అన్నారు. ఆ పోరాటపటిమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఈ దేశంలో ఉండే ప్రతీ పౌరుడు సంతోషంగా ఆనందంగా ఉండాలని, ఎవరూ ఆకలితో పస్తులుండకూడదని గాంధీజీ కలలుకనేవారని అన్నారు. జాతిపిత కలలుగన్న స్వరాజ్యం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని, అందుకోసం యువత ప్రతీ ఒక్కరూ సహృద్భావంతో ఆలోచన చేయాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, అప్పికొండ నూకరాజు, శ్రీనివాసరావు మాస్టర్, పిళ్ళా తాతారావు, వాసుపల్లి వంశీ, జనసేన నాయకులు కొక్కిరి కిషోర్, పీరుపిల్లి రాజు, కొక్కిరి వీర్రాజు, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులను కాపాడండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రకృతి వనరులను కాపాడండి, భవిష్యత్తు తరాలను జీవించనీయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం పెద వాల్తేరు నౌకా నగర్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వనరులకు విఘాతం కలిగితే భవిష్యత్తు తరాల మనుగడ కష్టం అన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకొని ప్రతి ఒక్కరు పర్యావరణహితంగా జీవించాలని కోరారు. ప్రస్తుతం శీతోష్ణస్థితి వేడెక్కుతున్న తరుణంలో ఏర్పడుతున్న కరువు కాటకాలను చూసైనా ప్రతి ఒక్కరూ మారాలన్నారు.

పాఠశాల హెచ్ఎం దుర్గా కుమారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేయమని కోరారు. పెరుగుతున్న రహదారి ప్రమాదాలను గుర్తించి వాహనాలు నడిపే వారంతా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారంతా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనం నడిపే వారంతా సీటు బెల్ట్ పెట్టుకోవాలని ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు బంధువులకు తెలియజేయాలన్నారు.

టీచర్ ఉమా గాంధీ ఒక పాట ద్వారా ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత ను వివరించారు. ప్రతి ఒక్కరూ ఎకో వైజాగ్ ను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీచర్ లలిత కుమారి,ఆంధ్ర యూనివర్సిటీ సోషల్ వర్క్ విద్యార్థులు బి భరద్వాజ్ కుమార్, నాని, సిహెచ్ రాజేశ్వరి, బి యామిని తదితరులు మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వెంకన్న బాబు ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కలియుగ దైవము శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ దంపతులు పేర్కొన్నారు. మంగళవారం మేయర్ దంపతులు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని అన్న ప్రసాదములు స్వీకరించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ దంపతులు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నగర ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి సాధించాలని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి జగనన్న నాయకత్వంలో 2024 రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రజా ఆదరణ కలిగిన వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి పీఠం అందుకోవాలని వేడుకున్నట్లు మేయర్ దంపతులు తెలిపారు.

## జనసేన ఆఫీసులో గాంధీ వర్ధంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అహింస, సత్యగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ స్వతంత్రాన్ని ప్రసాదించిన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా, విశాఖపట్నం ఆఫీస్ లో గౌరవనీయులు జన సేన నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు ,మాజీ మంత్రివర్యులు కొణతాల రామకృష్ణ మరియు జనసేన పార్టీ 22 వార్డ్ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చాలాసాని గాంధీ, జనసేన పార్టీ రీజినల్ కోఆర్డినేటర్స్ కిరణ్ ప్రసాద్, నాగ లక్ష్మి చౌదరి, త్రివేణి, శారిని దేవి, ధనలక్ష్మి, పోతు వెంకట ప్రసాద్,చంద్రశేఖర్ నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు అభివృద్ధి జరుగుతుంది



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ మరియు అరకు వేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు డుంబ్రిగూడ మండలము రంగలి సింగి పంచాయతీ కుజబంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిల్లో జగన్నాథం పర్యటించి గిరిజనులకు వైసిపి రాష్ట్ర ప్రభుత్వము వైసిపి రాష్ట్ర నాయకులు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తుంగల్లోకి తొక్కి గిరిజనులకు అన్యాయం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం గతంలో ఇందిరమ్మ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లులు పోడు పట్టాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. గిరిజనులకు అనేక హక్కులు. చట్టాలు తదితర పథకాల కోసం వివరించడం జరిగింది గిరిజనులకు ఒక కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనుల హక్కులు చట్టాలు మేలు జరుగుతుందని రాబోయే పార్లమెంట్. అసెంబ్లీ ఎన్నికల్లో.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలనిగ్రామ ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిల్లో రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్రో గంగాళాలు" అంటే ఏవో తెలుసా..?

### కడుపు నొప్పికి మంత్రం శ్రీవారి పులిహోరే... ?

తిరుమలలో శ్రీవారికి ప్రతిరోజు నివేదించే నైవేద్యాలు ఇలాంటి గంగాళంలో మాత్రమే ఎందుకు నివేదింప బడుతున్నాయి..?

**ఈ గంగాళం వెనక ఉన్న కథ ఏమిటి..?**

1800 ప్రాంతంలో తిరుమలలో దాదాపు శ్రీవారి కైంకర్యాలకు, నైవేద్య నివేదనకు, భక్తులకు ప్రసాదాల వితరణ కోసం ప్రముఖంగా వెదురు బుట్టలు వాడేవారు.

అపట్లో భక్తులకు హెూటల్స్ లేవు కనుక.... తిరుమలలో భక్తులకు బుట్టల్లో ప్రసాదాలు పంచిపెట్టేవారు. అవే ఆనాటి భక్తులకు కడుపు నింపేవి. అక్కడక్కడా రామానుజా కూటముల ద్వారా కూడ అన్న సంతర్పణ కూడా జరిగినా ఆలయంలో పంచి పెట్టె ప్రసాదాలే ఆ నాటి భక్తులకు ప్రధాన ఆహారం.

1800 ప్రాంతంలో అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ లో పని చేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం వారి ఈస్ట్ ఇండియా కంపెనీ లో గవర్నర్ గా పని చేసిన అధికారి పేరు.. " THOMOS MUNRO "

దక్షిణ భారతదేశం మరియూ ప్రముఖంగా రాయలసీమ, కంచి ప్రాంతంలో ఆయన ఏలుబడి కింద ఉండేది.

ఈయన నిక్కచ్చిగా క్రైస్తవ పద్ధతులు పాటించే విదేశీయుడు... మన హైందవ సనాతన ధర్మం పట్ల ఎటువంటి గౌరవ భావం లేనివాడు..

ఉద్యోగ రీత్యా చాలా సార్లు తిరుమల వచ్చినా...ఒక్కసారి కూడా శ్రీవారి దర్శనం చేసుకోకుండా తిరిగి వెళ్లిపోయేవాడు.

అప్పట్లో తిరుమలలో భక్తులకు గుడి బయట ప్రసాదాలు పెద్ద మొత్తంలో పంచిపెట్టేవారు( అవే వారికి భోజనాలు ).. అప్పట్లో శ్రీవారికి ప్రధాన ప్రసాదంగా పొంగలి, పులిహోరా , దద్ధోజనం మొదలైన వంటలు సమర్పించేవారు. (అప్పటికి లడ్డు ప్రధాన ప్రసాదం కాదు.)

ఆ ప్రసాదాలను భక్తులు ఎంతో భక్తితో అక్కడ నేల మీద కూర్చుని నేరుగా చేతులతో తన్మయత్వంలో తినడం చూసి థామస్ మన్రోకి ఒకరకమైన అసహ్యం వేసింది...

స్వతహాగా విదేశీయుడు కావున... అలా నేరుగా చేతులతో ప్రసాదాలు తినడం చూసి అది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు అని , శుచి శుభ్రత లేకుండా అలా అందరూ కలిసి ఓకేదగ్గర నేరుగా ప్రసాదాలు చేతితో తినడం వల్ల లేనిపోని అంటు వ్యాధులు, కడుపు నొప్పులు వచ్చే ప్రమాదాలు ఉన్నాయి అని....

మన ఆలయ సంప్రదాయం, ప్రసాదాలు పట్ల ఒకింత చులకన భావం కలిగిన థామస్ మన్రో వెంటనే తన అధికారం ఉపయోగించి నేరుగా తిరుమలలో భక్తులు శ్రీవారి ప్రసాదాలు తినకుండా ఆదేశాలు ఇచ్చాడు..

శ్రీవారి లీల ప్రభావంతో ఏ కడుపు నొప్పిని సాకుగా చూపించి ప్రసాదాలు థామస్ మన్రో రద్దు చేశారో...అదే తీవ్రమైన కడుపు నొప్పి ఆయనకి వచ్చి ఎన్ని రకాలుగా వైద్యం చేయించినా తగ్గకుండా ఆతని ఆరోగ్యం క్షీణించి , పూర్తిగా అనారోగ్యంతో మంచం పట్టినాడు.

అనుకోని పరిస్థితుల్లో అతనికి మంత్రాలయం రాఘవేంద్రస్వామి వారి మీద ఎనలేని భక్తి శ్రద్ధ గురి కుదిరింది. అతను ఆ ఆలయంకి ఎన్నో కైంకర్యాలకు దన సహాయం చేసినా ఆయన కడుపు నొప్పి మాత్రం తగ్గక నరక యాతన అనుభవించేవాడు.

అతనిలో వచ్చిన ఆధ్యాత్మిక పరివర్తన కి, సనాతన ధర్మం పట్ల భక్తిని గమనించిన మంత్రాలయ పీఠాధిపతులు ఆయన తిరుమల శ్రీవారి పట్ల ,ఆయన ప్రసాదాల పట్ల చేసిన ఘోరమైన తప్పుని తెలియజేసి, శ్రీవారి క్షేత్ర మహిమని వివరించారు. శ్రీవారి ప్రసాదాల మహిమ తెలుసుకున్న థామస్ మన్రో..శ్రీవారి పులిహోర నేరుగా తన చేతితో తిన్న వెంటనే కడుపునొప్పి మటుమాయం అయింది..

తప్పు తెలుసుకున్న థామస్ మన్రో... శ్రీవారికి కైంకర్యాల కోసం, నైవేద్యాలు సమర్పణ కోసం చాలా గంగాళాలు సమర్పించాడు మరియూ తిరుపతి శ్రీవారి భక్తులకు మళ్ళీ మునుపటి లాగా ప్రసాదాలు పంచి పెట్టేలా వాటిని భక్తులు నేరుగా ఆలయం దగ్గరే తినేలా తిరిగి ఉత్తర్వులు ఇచ్చాడు.

ఎంత పశ్చాత్తాప పడినా, ఎన్ని గంగాళాలు దేవస్థానానికి సమర్పించినా శ్రీవారి దర్శనానికి మాత్రం నోచుకోలేకపోయాడు.

మనోవ్యధ తో మంచం పట్టి నేరుగా నీ సేవలో పాల్గొని అదృష్టం లేదా స్వామి అని ఎన్నో విధాల శ్రీవారిని ప్రార్థిస్తూ 1827 లో ప్రాణం వదిలాడు.

అతని భక్తికి మెచ్చిన శ్రీనివాసుడు అనాటి నుండి ఈనాటి వరకు తన అన్ని రకాల ప్రసాదాలను కేవలం ఆ గంగాళాలులోనే స్వీకరిస్తున్నాడు... ఈ గంగాళలను ఇప్పటికీ " మన్రో గంగాళాలు ' అనే పేరుతో దేవస్థాన పూజా కైంకర్యాల లో చలామణీలో ఉన్నాయి...

శ్రీవారి దర్శనానికి నేరుగా నోచుకోకపోయినా ఆయన పేరు మీదే ప్రసాదాల పాత్రలు ఉండేలా శ్రీవారు అతనికి ఎప్పటికీ తరిగిపోని చిరకీర్తిని కలిగించి ఒక రకమైన చిరకీర్తి ప్రసాదించాడు.

తెలుసుకోవాలన్న శ్రద్ధ, భక్తి ఉండాలే గాని తిరుమలలో పరమాత్మ గూర్చే కాదు ఆ పరమాత్మునికి నివేదించే ప్రసాదాల లోనే కాక ఆ ప్రసాదాల పాత్రల వెనక కూడా ఎంతో విలువైన ఆధ్యాత్మిక మహిమలు, శ్రీవారు లీలలు, చరిత్ర కలదు.

భక్తితో శ్రీనివాసుని తెలుసుకునే ప్రయత్నం చేస్తే తిరుమలగిరిలో అడుగడుగున, ప్రతి గడప కి, ప్రతి చెట్టు కి ప్రతి ఒక్క చిన్న ప్రదేశం వెనక ఎంతో తెలుసుకోవాల్సిన ఆధ్యాత్మిక చరిత్ర దాగి ఉంది...

శ్రీనివాసుడి గురించి తెలుసుకోండి ..నలుగురికి తెలియజెప్పండి..

## తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు ,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు టీడీపీ విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి జీవీఎంసీ 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్ మరియు టిడిపి రాష్ట్ర బీసీ గవర సామాజిక వర్గం సాధికార సమితి డైరెక్టర్ శ్రీమతి తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో 33వ వార్డు నుంచి ఈరోజు రామనగర్ లో ఉన్న ఆయన అపార్ట్మెంట్ నందు కలిసి అయ్యన్నను శాలువాతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ మెమెంటోను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పటిష్ఠతకు చేస్తున్న కార్యక్రమాలను విల్లూరి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను, అకృత్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం తథ్యమని, ఎటువంటి బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగకుండా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే శ్రీ పీలా గోవిందా సత్యనారాయణ, విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిశీలకుడు శ్రీ ఎం వి వి ప్రసాద్ గారు జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ శ్రీ పీలా శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

## టి.నగరపాలెము గ్రామంలో నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** టి.నగరపాలం గ్రామంలో ప్రజలు ఐక్యతా కోసం యాదవ సంఘం పునర్నిర్మాణంలో భాగం గా యాదవ సంఘం సీనియర్ పెద్దలు నక్కిల్లా జగన్నాథము యాదవ్ ,పల్ల రామారావు యాదవ్ , పల్ల సన్యాసి రావు యాదవ్ , సలహా దారులు ,యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నుక కోసం కమ్యూనిటీ మీటింగ్ ఏర్పాటు చేయిడము జరిగింది. నూతన యాదవ్ సంఘంను యాదవ సంఘం సభ్యులు అందరూ శివాలయం గుడి దగ్గర యాదవ సంఘం సమావేశం ఏర్పాటు చేసికోని, అనేక అంశాలు పై చర్చించి,ఏకగ్రీవము గా యాదవ సంఘం ప్రెసిడెంట్ గా మాజీ సర్పంచ్ పల్ల వెంకట్రావు యాదవ్ నీ, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా దువ్వి సురేష్ ,పల్ల గౌరిశ్వరావు నీ ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ గా కోరాడ రాము నీ ,ప్రధాన కార్యదర్శి గా పూసర్లరామారావు యాదవ్ ని , సహాయ కార్యదర్శి కర్రి వెంకటేష్, క్యాషియర్ గా శ్రీను ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు గా గుమ్మడి వెంకన్న ,పల్ల శ్రీను, శంకర్,గడదాసరి సాయి,ఈగల వెంకట్రావు, దువ్వి రామక్రిష్ణ,పల్ల రమేష్,పల్ల పవన్ ...సంఘ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా యాదవ సంఘం తరుపున ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియిజేస్తున్నాము.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ శాంతికి మార్గదర్శి జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు గాంధీజీ అని, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మహనీయుడి అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని పార్కులో మంగళవారం జరిగింది. డిఆర్ఓ కె. మోహన్ కుమార్ తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటిని అహింసా మార్గంలో ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించారని చెప్పారు. తన తుది శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారన్నారు. గ్రామ పంచాయతీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలని అకాంక్షించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ఈశ్వరరావు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొని గాంధీకి నివాళులర్పించారు.

## మహాత్మాగాంధీ పాటించిన సత్యం, ధర్మం, అహింసా మార్గాన్ని మనమంతా అనుసరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జాతిపిత మహాత్మాగాంధీ పాటించిన సత్యం, ధర్మం, అహింసా మార్గాన్ని మనమంతా అనుసరించాలని తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్ కోరారు. ఈ మేరకు మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి మంగళవారం ఉదయం దాడి రత్నాకర్ పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ నేడు మన దేశ ప్రజలంతా ఎంతో ప్రశాంతంగా శాంతియుతంగా జీవించగలుగుతున్నా మంటే దానికి కారణం మహాత్మాగాంధీ యే కారణం అన్నారు. గాంధీ అందించిన సేవలు, ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, అహింసా మార్గం కేవలం మన దేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అనుసరించే విధంగా ఉన్నాయంటే అతిశయోక్తి కాదన్నారు. ఆనాడు సత్యాగ్రహం ద్వారా పోరాటం చేపట్టి మన దేశ ప్రజలను బానిసలుగా చేసుకున్న బ్రిటీస్ వారిని దేశం నుంచి వెల్లగొట్టారన్నారు. అటువంటి మహాత్ముని జీవిత చరిత్ర నేడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో పాఠ్యాంశాలుగా చేర్చారంటే ఆయన గొప్పతనం ఏంటనేది అర్థం చేసుకోవచ్చన్నారు. అలాగే ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశంలో టెక్సాస్‌లో గాంధీ విగ్రహం ఏర్పాటుతోపాటు ఆయన పేరుతో ఒక పార్కును ఏర్పాటుచేసి అత్యున్నత గౌరవం ఇచ్చి గాంధీ విశిష్టతను గొప్పతన్నాన్ని చాటిచెప్పారని గుర్తు చేశారు. భాతరదేశంలో గల ప్రజలందరినీ కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యపరచి అనేక మార్గాల ద్వారా పోరాటాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, ఆయన చేపట్టిన శాంతియుత పోరాటం నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిదన్నారు. అలాగే ఉప్పు సత్యాగ్రం పేరుతో మొట్టమొదటిసారిగా 24 రోజులపాటు 388 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి దీనిలో భారతీయులంతా పాల్గొనేలా పోరాటంచేసి ఉప్పు పై ట్యాక్సు లేకుండా చేసిన ఘనత మహాత్మాగాంధీకే దక్కుతుందన్నారు. ఇలా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి మన దేశానికి తీసుకువచ్చిన స్వాతంత్ర్యం కాపాడుకోవాలంటే మనమంతా ఎల్లప్పుడూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అప్పుడే మహాత్మునికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని రత్నాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిలపరశెట్టి బాబీ, కొత్తా గోపాలకృష్ణ, ఆళ్ల ప్రవీణ్‌కుమార్, వియ్యపు శ్రీనివాస్‌యాద్, కటారి దేముడు, పలకా కాసులు, యల్లపు శ్రీను, రేబాక ఇంద్రకుమార్, దొడ్డి రమణ, మళ్ల రామచంద్రరావు, నంద వరపు కుమార్, వేగి పవన్‌కుమార్, డీవీఎన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 46 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కే.వీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ కార్యాలయంలో"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఆయన సూచించారు.పోలీసు స్పందన కార్యక్రమానికి 46 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు

అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎస్పైలు టి.దివ్య, కె.సావిత్రి పాల్గొన్నారు

## మహాత్మ గాంధీ కి ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక సమావేశం మంగళ వారం ఎం వి పి కాలనీ లో గల ఎస్‌వివిపివిఎంసి డిగ్రీ కళాశాలలో బివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ ఆధ్వర్యం లో ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు..ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్వర రావు. ఏ ఎస్ రాజ .జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్.డాక్టర్ ఎం.కా సు..గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

తరువాత వక్తలు మాట్లాడుతూ గాంధీ మార్గం.అనుసరనీయ మని యువత జీవితం లో ఉన్నత శిఖరాలను. అందుకోవడానికి గాంధీ మార్గాన్ని అనుసరించడం. పయనించాలని అన్నారు.స్వాతంత్ర్యం కోసం అహింస అనే ఆయుధం తో గాంధీ చేసిన పోరాటాన్ని.జాతి మరువ లేదని అన్నారు.ఈ సమావేశం లో గాంధీ కిష్టమైన రఘు పతి రాఘవ రాజారాం పాటను.బృదంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అప్పారావు...డాక్టర్ బి.అప్పలరాజు, ఉదయ భాస్కర్, హేమలత విద్యార్థులు పాల్గొన్నారు.

## డైట్‌లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (అటానమస్) నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భముగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు గాంధీజీ అడుగుజాడలలో అహింస మార్గములోనే నడవాలని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించవలసిన భాధ్యత మనందరిపై వున్నదని తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ .వైకుంఠరావు ,అకాడమిక్ డీన్ ఎ.కృష్ణ నాగ్ ,మరియు ఎన్ ఎస్ ఎస్ ,కో ఆర్డినేటర్ సుధీర్ కుమార్ s విద్యార్థులు పాల్గొన్నారు.

# హరి ఓం - భక్త సులభుడు

అయోధ్యా నగరం లో ఒక ఆశ్రమం వుండేదట. ఎంతోమంది పుణ్యాత్ములు ఆ అశ్రమంలో నివసించే వారట. ఒకరోజు హరిదాసు అనే ఒక సాధువు ఆశ్రమానికి వచ్చి ఆశ్రయం ఇవ్వమని అడిగాడట.

ఆశ్రమ నియమావళిని ఆయనకు తెలియజేశారట నిర్వాహకులు. "నిరంతరం రామనామ స్మరణయే నా దిన చర్య. నేను శ్రమదానం చేయలేను. మరొక మాట .నేను భోజన ప్రియుడను. ఇందుకు అంగీకారం అయితే ఇక్కడ ఉంటాను లేదా మరొక అశ్రమానికి వెళ్ళిపోతాను. "అని చెప్పాడట హరిదాసు. విషయం తెలుసుకున్న ఆశ్రమ అధికారి అమాయకుడు. ఉన్నది ఉన్నట్టు చెప్పే స్వభావం పోనీలే అనుకుని "మీ ఇష్టప్రకారమే మా ఆశ్రమాన నివసించండి . "అని చెప్పారట. అను నిత్యం స్నానాదికాలు ముగించి రామ నామం జపిస్తూ కూర్చునే వాడట హరిదాసు.

భోజనం స్వీకరిద్దురుగాని రండి అని పిలిస్తే వెళ్లి భోజనం ముగించి మళ్లీ రామనామం జపిస్తూ కూర్చునేవాడట. ఎవరితోనూ మాట్లాడేవాడు కాదట. ఏకాంతంగా ఉండిపోయేవాడట. ఆశ్రమంలో కొంతమంది ఆయన ప్రవర్తన పట్ల ఆగ్రహం వెలిబుచ్చుతూ ఉండేవారట. అతడి మీద చర్య తీసుకోమని ఒత్తిడి కూడా తెస్తూ ఉండేవారట. పోనీలే అని ఉపేక్షించి ఊరుకున్నారట అధికారి. అలా సమయం గడుస్తూ వుంది.

ఏదో విశేషమైన సమయం. ఆ మాసం అంతా ఆశ్రమంలో అందరూ ఉపవాసం ఉండి రాత్రికి భోజనం చేస్తారు. ఆ విషయమే హరిదాసు కు తెలియజేశారట. "అమ్మో నాకు కుదరదు నేను ఆకలితో ఉండలేను ."అని ఖచ్చితంగా చెప్పాడట హరిదాసు. మళ్లీ హరిదాసు గురించి అధికారికి ఫిర్యాదు చేశారట. " నీ ఒక్కడి కోసం వంట చేయలేము.

అందరూ ఉపవాసం ఉండగా నీవు ఒక్కడివే భోజనం చేస్తూ వుంటే అందరికీ ఇబ్బంది కలుగుతుంది. నీకు సామాగ్రి ఇస్తాము . వెళ్లి వంట చేసుకుని భోజనం చేయి. అన్నారట అధికారి "సరే ఇద్దరికీ సరిపడా సామాగ్రి ఇవ్వండి "అని అన్నాడు హరిదాసు కాస్త అప్రసన్నం గానే. భోజన ప్రియుడు కాబట్టి అడిగాడు అనుకుని ఆ విధంగానే సామాగ్రి ఇచ్చారట. అవి తీసుకుని ఊరికి దూరంగా వున్న అడవి ప్రాంతానికి వెళ్ళాడట హరిదాసు.

ఆయనకు వంట చేయటం చాత కాదు. వెంటనే రాముని ప్రార్థించాడట. నువ్వు తక్షణం వచ్చి నన్ను కాపాడాలి అని వేడుకున్నాడు.

రాముల వారు అదృశ్య రూపంలో ఏమి కావాలి అని ప్రశ్నించారట "రామా చూస్తున్నావుగా. నేను ఆకలికి ఆగలేను. నీకు సమర్పించకుండా తినలేను. అందుకే వారిని అడిగి మన ఇద్దరికీ సరిపడా సామాగ్రి తీసుకువచ్చాను.

నాకు నీ నామస్మరణ తప్ప ఏమీ రాదు . ఇక నీదే భారం. అన్నాడట. మరుక్షణం సీతా సమేతులై రాముల వారు వేంచేశారు. "నాకూ వంట చేయటం రాదు నాయనా అందుకే సాయంగా నా భార్యను తెచ్చుకున్నాను." అన్నారట. "సరే . ఏదో విధంగా నాకు భోజనం లభిస్తే చాలు" అని రామనామ జపం ప్రారంభించారట హరిదాసు.

ఆలకిస్తూ కూర్చున్నాడట స్వామి. తల్లి వంట చేయడం ముగించి వడ్డన చేసింది. అమ్మను వదలి స్వామి ఆరగించడు. ముగ్గురూ భుజించారు. "స్వామీ ఈ మాసం అంతా ఇదే విధంగా నన్ను అనుగ్రహించాలి నీవు."అని వేడుకున్నాడు హరిదాసు.

అంగీకరించాడు స్వామి. భోజనం విషయంలో ఆకలిని తట్టుకోలేని హరిదాసుకి ఆవేళ తృప్తిగా భోజనం లభించలేదు. ఇద్దరి సామాగ్రితో ముగ్గురు భోజనం చేశారు కదా మరి! మరునాడు ఉదయాన నిర్వాహకుల వద్దకు వెళ్లి నాకు, మరొక ఇద్దరికీ, మొత్తం ముగ్గురికి సరిపడా సామాగ్రిని ఇవ్వండి అని చెప్పాడు హరిదాసు. వారు ఇచ్చారు.

ఆరోజు అడవికి వెళ్లగానే. సీతారాముల తో పాటు లక్షణ స్వామి కూడా వచ్చాడు. "లక్ష్మణుడు నన్ను విడిచి ఉండలేను అని నా వెంటనే వచ్చాడు". అని చెప్పాడట స్వామి. స్వామి హరిదాసు రామనామం వింటూ ఉంటే లక్ష్మణుడు వంట చెరకు తీసుకొని వచ్చాడట. అమ్మ వంట చేసింది. నలుగురూ భుజించారు. మళ్లీ హరిదాసుకి ఆకలి తీరలేదు. మరునాడు ఉదయం నాకు నలుగురికి సరిపడా సామాగ్రి ఇవ్వండి అని అడిగాడట హరిదాసు.

వారు ఇచ్చారు కాస్త అప్రసన్నంగానే. ఏం లాభం? ఆవేళ సీతారామ లక్ష్మణులతోపాటు ఊర్మిళాదేవి కూడా వచ్చింది. వనవాసం సమయంలో భర్తను సేవించుకునే భాగ్యం కలగలేదు. అందుకే ఇప్పుడు వచ్చాను అని చెప్పింది.

ఆ సంఖ్య పెరుగుతూ పోయింది. ఎవరో భక్తుడట. అతడి కోరిక మీద స్వామి భూలోకానికి వెళుతున్నాడు. ఆ భక్తుడు మనోహరంగా రామజపం చేస్తున్నాడట. స్వామి పరవశుడై వింటున్నాడట అని తెలిసి ఒకరి వెంట ఒకరు భరత శత్రుఘ్నాదులు వచ్చారు. గుహుడు వచ్చాడు. వశిష్ట వామదేవులు వచ్చారు. ప్రహ్లాద అంబరీషులు వచ్చారు.

క్రమంగా వారి సంఖ్య పెరుగుతూ పోతోంది. రామ పరివారం. ఇంత అని చెప్పగలవారెవరు? ఇంత మంది అని లెక్క వేసి సామాగ్రి తెచ్చినా మరో వ్యక్తి అదనంగా వస్తున్నాడు భోజనానికి.

పక్షం రోజులు గడిచేసరికి బళ్ళతో సామాగ్రి కావలసి వచ్చింది హరిదాసుకి.

ఆశ్రమ వాసులు మండిపడ్డారు. వీడు మోసగాడు. ప్రతిరోజు చాల లేదు అని చెప్పి తీసుకుపోయి ఎక్కడో విక్రయిస్తున్నాడు. వీడి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి అని ఫిర్యాదు చేశారట. హరిదాసుని పిలిపించి నిలదీసి అడిగారట అధికారులు. హరిదాసు కు పట్టలేని ఆగ్రహం వచ్చిందట. "పక్షం రోజులుగా అర్ధాకలితో లేస్తున్నాను.

ఆ చిద్విలాస మూర్తికి నా బాధ పట్టటం లేదు. ఆయన పరివారం అనంతం. నేను నిర్దోషిని. మీరు ఆయననే ప్రశ్నించండి" అని వెళ్ళిపోయాడట.

ఆశ్రమాన్ని నిర్వహించే అధికారి మహా భక్తుడు. పుణ్యాత్ముడు.

ఇందులో ఏదో మర్మం ఉంది అని గ్రహించి మరునాడు హరిదాసు కోరిన సరుకులు, సంబారాలు బళ్ళ మీద వేసి పంపించి మారు వేషంలో రహస్యంగా అడవికి వెళ్ళాడట.

అక్కడ ఆయన భాగ్యవశాన మనోహరమైన దృశ్యం కనపడింది. ప్రభువు చుట్టూ భక్త పరివారం. అందరికీ ఆతిథ్యం చేస్తూ పవనసుతుడు. ఆనందం పట్టలేక మూర్చితుడు అయ్యాడట ఆశ్రమ అధికారి. మూర్ఛ నుండి తేరుకునే సరికి ఎవరూ లేరు.

చెట్టుకి అనుకుని కూర్చుని రామనామం జపిస్తూ హరిదాసు మాత్రం కనిపించాడట. ఆయన పాదాల మీద వాలిపోయి మహానుభావా నీవల్ల స్వామి సాక్షాత్కారం కలిగింది నాకు. మా పూర్వ జన్మ సుకృతం వలన నీవు మా ఆశ్రమానికి వచ్చావు. అంటూ ఆనందభాష్పాలతో ఆయన పాదాభిషేకం చేశాడట. హరిదాసు కు అదేమీ పట్టలేదు.

ఆయనకు పాపం ఆ పూట కూడా అర్థాకలే. మీ ఆశ్రమం లో ఉపవాస దీక్ష ఎప్పుడు ముగుస్తుందో నేను కడుపునిండా భోజనం చేసి తృప్తిగా రామనామం జపిస్తానో. కడుపు నిండక మనసు రాముని మీద నిమగ్నం కావడం లేదు. ఆహారం వైపు దృష్టి పోతోంది. అని చెప్పారట హరిదాసు.

**వలిశెట్టి లక్ష్మీశేఖర్**
**- 98660 35557....**

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ప్రధాన జంక్షన్ అయిన సత్యం జంక్షన్ వద్ద రవాణా శాఖా మరియు పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్రతను పాటించాలని అవగాహన కల్పిస్తూ మరియు హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనములు నడిపిన వారికి, సీటు బెల్టు ధరించి నాలుగు చక్రముల వాహనం నడిపిన వాహన చోదకులకు, వారిని అభినందిస్తూ మరియు వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేదుకు పువ్వులు మరియు చాక్లెట్లను వారికి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటారు వాహనముల తనిఖీదారులు బుచ్చిరాజు, గణేష్ రెడ్డి, మన్మోహన్, రోఖీమున్నిశా, మాధవి పాల్గొన్నారు.

# బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాలి



**విజయనగరం:** బాలల స్నేహపూర్వక జిల్లాగా విజయనగరంను తీర్చిదిద్దాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత బాలల సంరక్షణ అధికారులను ఆదేశించారు. బాలల సంక్షేమ సమితి త్రైమాసిక సమీక్ష సమావేశం మంగళవారం డి.ఆర్.ఓ. అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. యీ సందర్భంగా బాలల సంక్షేమ సమితి కార్యక్రమాలను సమీక్షిస్తూ బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా సంరక్షణకు, రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాలల సంరక్షణ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి నివేదికలను విధిగా సమర్పించాలని చెప్పారు. త్రైమాసిక సమీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించడంతోపాటు అనుబంధ విభాగాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రొబేషన్ అధికారి ఎం.శరత్, డి.సి.పి.ఓ. నాగరాజు, సిబ్బంది హాజరయ్యారు.

# ప్రజాభిప్రాయంలో వ్యతిరేకించిన పలువురు నాయకులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** రాంకీ సంస్థ నూతనంగా నిర్మిస్తున్న పారిశ్రామిక వ్యర్థాలు సాంకేతిక శుద్ధి మరియు నిలువ కేంద్రంపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకించిన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం తహసిల్దార్ కార్యాలయం పక్కన మంగళవారం ఏర్పాటు చేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా తాడి గ్రామంలో నూతనంగా రాంకీ సంస్థ నూతనంగా నిర్మిస్తున్న పారిశ్రామిక వ్యర్థాలు సాంకేతిక శుద్ధి మరియు నిలువ కేంద్రాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో పరవాడ మండలం లో ఫార్మా కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత గ్రామాల ప్రజల అందరి తరపున అండగా ఉంటూ వారి యొక్క ప్రధాన సమస్యలపై గలమెత్తి ఏర్పాటు చేసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ఆర్ నాయుడు,సిపిఎం సిపిఐ నాయకులు, వార్డు కార్పొరేటర్లు, మాజీ జడ్పిటిసిలు, ఎంపీటీసీలు మరియు ఫార్మా కాలుష్య బాధిత కుటుంబాలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సభను వ్యతిరేకించారు.

# బ్రిటీష్ పాలనను తలపిస్తున్న వైసిపి పాలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పాలన బ్రిటిష్ పాలనను మరిపిస్తోందని మాజీ మంత్రి జనసేన నేత కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో రూరల్ జిల్లా జనసేన పార్టీ విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీఅధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొణతాల రామకృష్ణ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పాలన అంతమొందించేందుకు ప్రతి జన సైనికుడుసమాయత్తం కావాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ ఆశయాలు ఆలోచనలు తో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో జనసైనికుల తో పాటు మిత్రపక్షమేనా తెలుగుదేశం అభ్యర్థులందరు విజయ కేతనం ఎగురవేశాల ప్రతి జనసైనికుడు పనిచేయాలన్నారు. వ్యక్తిత్వం కలిగిన పవన్ నాయకత్వం రాష్ట్రానికి ఎంతైనా అవసరమన్నారు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైందని స్వాతంత్ర సమరం కోసం ఆనాడు గాంధీ మహాత్ముడు స్వరాజసిద్ధి కోసం పనిచేస్తే నేడు రాష్ట్రంలో బ్రిటీష్ పరిపాలన అంతమో దించేందుకు పవన్ కళ్యాణ్ నడుం బిగించారన్నారు. రామకృష్ణ తన ప్రసంగంలో పవన్ కళ్యాణ్ ను బూర్గుల రామకృష్ణారావు, టంగుటూరి ప్రకాశం పంతులతో పోల్చారు. ఆ నాయకుల్లాగే పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రం కోసం, రాష్ట్ర శ్రేయస్సు కోసం చేసే త్యాగధనుడని అన్నారు. అటువంటి వ్యక్తి తో పని చేయాలని జనసేన లో పయనించేందుకు సిద్ధపడ్డాను అన్నారు. పది సంవత్సరాలు ఏ పదవి లేకుండా పార్టీని నడపడం పవన్ కళ్యాణ్ కే సాధ్యమన్నారు. వైసిపి పాలన వల్ల 95 శాతం ప్రజలు ముఖ్యంగా యువకులు రైతాంగం కార్మిక రంగం నష్టపోయిందన్నారు. ఉత్తరాంధ్రను పవన్ కళ్యాణ్ దత్తత తీసుకున్న నాడే ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. పవన్ చంద్రబాబు లను కృష్ణార్జునలుగా పోల్చారు. వారి సారధ్యంలో ప్రభుత్వం నెలకొల్పడం ఖాయమన్నారు. పవన్ సారథ్యంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రైల్వే జోన్ స్టీల్ ప్లాంట్ సమస్యలు పరిష్కారం అవుతాయనీ ఆశాభావం వ్యక్తం చేశారు.. జన సైనికులకు ఎన్నికల ప్రక్రియపై శిక్షణా తరగతులు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కే శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి సత్య, జనసేన నేతలు కోన తాతారావు, విజయ్ కుమార్ పరుచూరి భాస్కరరావు, పి ఎస్ ఎన్ రాజు, పంచకర్ల సందీప్ మహిళా నాయకులు త్రివేణి లక్ష్మి చౌదరి జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

వేలం ప్రకటన

వేలం కేటలాగ్ నం. WAT-MaChr-005

వివరణ : 03 సంవత్సరాల కాలనికి విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద మసాజ్ చైర్లను ఏర్పరుచుట, ఆపరేషన్ మరియు నిర్వహణ.

ట్రిప్స్ / రోజులు : 1095
లాట్ ప్రారంభ తేది & సమయం: 09.02.2024న 1100 గం.లకు లాట్ ముగింపు తేది & సమయం: 09.02.2024న 1130 గం.లకు
Min Incr (%) : 0.20%


పై ఇ-వేలం ప్రకటన పూర్తి సమాచారం వెబ్ సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ / వాల్తేరు

PR-1033/O/23-24


# రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీ ఆవిష్కరణ

## రూ.25999 నుంచి ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ తన ప్రీమియం నెంబర్ సిరీస్‌లో సరికొత్త రియల్‌మీ 12 ప్రో సిరీస్ 5జీని ఆవిష్కరించింది. రెండు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లను పరిచయం చేసింది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ, రియల్‌మీ 12 ప్రో 5జీ.. ఇవి రెండు నెక్స్ట్ జెన్ ఇమేజింగ్ స్మార్ట్‌ఫోన్‌లుగా ఉన్నాయి. ఇది రియల్‌మీ 'మేక్ ఇట్ రియల్' బ్రాండ్ స్ఫూర్తితో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. రియల్‌మీ 12 ప్రో ప్లస్ 5జీ తదుపరి తరం ఇమేజింగ్ సాంకేతికతను పరిచయం చేస్తుంది. పూర్తి-ఫోకల్-లెంగ్త్, లాస్‌లెస్ జూమ్ సామర్థ్యాలను ఎనేబుల్ చేయడానికి అత్యాధునికమైన పెరిస్కోప్ టెలిఫోటో సాంకేతికతను, క్వాల్‌కామ్ సహకారంతో అభివృద్ధి చేయబడిన యాజమాన్య మాస్టర్‌షాట్ అల్గారిథమ్‌ను కలిగి ఉంది. రియల్మీ 12 ప్రో ప్లస్ 5జీ అనేది రియల్‌మీ నుంచి వచ్చిన తాజా ప్రీమియం స్మార్ట్‌ఫోన్. ఇది యువ వినియోగదారుల కోసం ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీని ఎలివేట్ చేయడానికి రూపొందించబడింది.

ఈ సందర్భంగా రియల్‌మీ ప్రతినిధి మాట్లాడుతూ రియల్మీ 12 ప్రో సిరీస్ 5జీ వినియోగదారులకు విలువతో నడిచే ప్రీమియం ఉత్పత్తిని అందించడంలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. దీనిని పెరిస్కోప్ టెలిఫోటో టెక్నాలజీ, వినూత్న మాస్టర్ షాట్‌తో చూస్తారన్నారు. అల్గోరిథామ్, కాలకామ్ సహకారంతో అభివృద్ధి చేశామన్నారు. వినియోగదారుల సృజనాత్మక అవసరాలు, అంచనాలను తీర్చడానికి రూపొందించినదన్నారు.

ఈ సందర్భంగా మొబైల్, కంప్యూట్, ఎక్స్‌ఆర్, బిజినెస్ డెవలప్‌మెంట్, క్వాల్కామ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సౌరభ్ అరోరా మాట్లాడుతూ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ద్వారా ఆధారిత రియల్మీ 12 ప్రో సిరీస్ 5జీ, వినియోగదారుల అనుభవాల వర్ణపటంలో ప్రీమియం అనుభవాలను అందించడానికి మా భాగస్వాములతో కలిసి పనిచేయడానికి మా నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు.

# క్షమాగుణం, ప్రేమ గాంధీజీ అందించిన సందేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్షమాగుణం, ప్రేమ గాంధీజీ ప్రపంచానికి అందించిన సందేశమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. మంగళవారం ఉదయం గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ గాంధీ అధ్యయన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచించిన హరిత గాంధేయం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్న మనం స్వాతంత్ర్యంకోసం త్యాగాలు చేసినవారిని గుర్తుచేసుకోవాలన్నారు.గాంధీజీ తత్వాన్ని, ఆలోచనలను నేటి తరానికి అందించే విధగా కేంద్రం సేవలు అందించాలని సూచించారు. గాంధీజీ, అంబేద్కర్ ఆలోచలన మధ్య సారూప్యతలను వివరించారు.

ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు మాట్లాడుతూ ఆచరణాత్మక మార్గాలను గాంధీజీ చూపారన్నారు. స్వార్థం, స్వప్రయోజనం, హింస నేడు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. కుల, మత, ప్రాంతాల వారీగా ప్రజలు విడిపోతున్నారని, ఇది ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. మహనీయుల త్యాగాలను, వారి ఆలోచన సరళిని నేటితరం యువత తెలుసుకోవాలని సూచించారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య కె.సీతామాణిక్యం మాట్లాడుతూ ఉత్తమ వ్యక్తిత్వ లక్షాలు కలిగిన సంపూర్ణ రూపంగా గాంధీజీ నిలుస్తారన్నారు. గాంధీజీ ప్రసంగాలు, ఆయన తత్వం తెలుసుకునే ప్రతీసారీ మనం నూతన స్ఫూర్తిని పొందడం సాధ్యపడుతుందన్నారు.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య వి.బాలమోహన్ దాస్ మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలను తమ మాటల్లో వివరించారు. డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, గాంధీ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య ఏ.బి.ఎస్.వి రంగారావు, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేద ప్రజల జీవితాశయం సొంత ఇంటి స్థలం కలను నెరవేర్చిన ప్రభుత్వం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో 5, 6, & 7వ వార్డు సచివాలయంల పరిధిలో గల వార్డులకు చెందిన అక్కాచెల్లెమ్మలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గతంలో నవరత్నాలు పేదలు అందరికీ ఇల్లు పథకంలో భాగంగా మంజూరు చేసిన ఇంటి స్థలాలుకు చెందిన ఇంటి పట్టాలను నేడు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగినది. గతంలో నర్సిపురం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్ రద్దు కావడంతో అందులో ఇళ్ళ స్థలాలు వచ్చిన అర్హులు అందరికీ కూడా వెంకంపేట వద్ద ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్ లో స్థలాలను కేటాయించి వారందరికీ కూడా మళ్లీ ఇళ్ళ పట్టాలను మంజూరు చేసి నేడు ఎమ్మెల్యే గారు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ఆశను నెరవేర్చిన సీఎం వైయస్ జగన్ ని మీరు అంతా గుర్తు చేసుకుని ఆయనకు అండగా నిలవాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్ సభ్యులు తాడ్డి శంకరరావు, గెంబలి మురళీకృష్ణ, వి నేతాజీ, జే దివ్య, ఎన్ సుధీర్, అర్ చిన్నం నాయుడు, సచివాలయం కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా వైకాపా జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ జన్మదిన వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం మునగపాక వైసిపి కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మునగపాక మండల పార్టీ నాయకులు భారీ కేకును ఏర్పాటు చేసి ప్రసాద్ చేత కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మలసాల భరత్ ప్రసాద్ ను గజమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతలూరి దిలీప్ కుమార్, అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్,, అనకాపల్లి శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలక రవి, వైకాపా నాయకులు సకల గోవిందా, బొడ్డేడ శివ, వేగి త్రినాధ, మలసాల కిషోర్, కలగాగున్నయ్య నాయుడు, తదితరులు ప్రసాద్ ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్థానిక వైకాపా నాయకులతో పాటు కసింకోట ఆర్ఇసిఎస్ పాలిటెక్నికల్ కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రసాద్ సర్టిఫికెట్లు అందజేశారు.

# నేడు రీజనల్ జాబ్ మేళా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా విజయనగం జిల్లాలో గల సత్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (సీతమ్) కళాశాల, గాజులరేగ, విజయనగరం నందు నేడు సుమారు 80 కంపేనీలతో రీజనల్ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి. చాముండేశ్వరరావు గారు తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పి .జి వరకు చదువుకొని 18 నుండి 30 సంవత్సరముల లోపు వయస్సు గల యువతీ మరియు యువకులు పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు 9014765287, 7036363272 ,నంబర్లను సంప్రదించగలరు.

# ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల నిరసన దీక్ష



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అనకాపల్లి జీల్లా కలెక్టర్ ఆఫీసు ఎదురుగా మంగళవారం జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు అధ్యక్షతన జరిగిన సర్పంచ్ ల నిరసన దిక్ష కు ముఖ్యఅతిథి గా రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు హాజరై రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ల న్యాయమైన 16 డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నిరసన దిక్ష కు హాజరైన సర్పంచ్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా 73,74 రాజ్యంగ సవరణ లోని ఆర్టికల్ 243జి 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 ,అంశాలలోని ,నిధులు ,విధులు ,అధికారాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు .

గ్రామ పంచాయతీకి రావలసిన ,రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన 8,629 కోట్లు రూపాయలు నిధులను తక్షణమే గ్రామ పంచాయతీ ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేశారు మా స్థానిక సంస్థలకు రావలసిన నిధులు మంజూరు చేయకపోతే వచ్చే ఎన్నికలలో వైసీపి ప్రభుత్వానికి మా తడఖా చూపిస్తామని హెచ్చరించారు .

ఈ కార్యక్రమం లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు ,ఎంపిటీసి లు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అహింస, సత్యాగ్రహమే ఆయుధంగా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయులు భారత జాతిపిత మహాత్మాగాంధి అని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావులు పేర్కొన్నారు. మంగళవారం వారు జీవీఎంసీ సమీపంలోనున్న వైయస్సార్ సెంట్రల్ పార్క్ వద్ద మహాత్మా విగ్రహానికి జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా భారత దేశానికి స్వేచ్ఛా, స్వాతంత్ర్య సాధనకు అవిశ్రాంత కృషిచేసిన మహనీయులు బాపూజీ అని, సమస్త విశ్వానికి శాంతి సందేశాన్ని ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని, ఈరోజు వారి 76వ వర్థంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. "క్లీన్లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్లీనెస్" అనే మహా మంత్రాన్ని సూచించిన ఆ మహాత్ముని వర్థంతి నాడు "జాతీయ పరిశుభ్రతా దినోత్సవం" గా మన దేశం ప్రకటించిందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, డి సి ఆర్ ఫణి రామ్, కార్యదర్శి నలనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ వాసుదేవ రెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రోగులు అవగాహనతో నిశ్చింతగా జీవించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగించుకోవాలని, నిశ్చింతగా ప్రశాంతంగా జీవితం గడపాలని జిల్లా కుష్టు ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ ఎమ్మెస్ వీకే బాలాజీ ఉద్బోధించారు. మంగళవారం వారి కార్యాలయంలో (ఏక్సెప్ట్ - ఎయిడ్స్ కంట్రోల్ అండ్ కమ్యూనిటీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్ ట్రస్ట్) సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోగులు అధైర్య పడకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తగిన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వంతో పాటు అనేకమంది దాతలు ముందుకు వస్తున్నారని చెప్పారు. సాధారణ వ్యక్తుల్లానే ఇంట్లో అన్ని పనులు చేసుకోవచ్చన్నారు. ఆహారం తీసుకుంటూ క్రమశిక్షణతో ఉండాలన్నారు. ఏక్సెప్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి వి ఎస్ ఎస్ ప్రసాదు మాట్లాడుతూ రోగులకు ఎటువంటి కష్టం వచ్చినా తగిన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వ డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు మీకు అండగా ఉంటారని చెప్పారు. పూజ్య బాపూజీ వర్థంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సంస్థ విశాఖ పీ.డి. కే.అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా పౌష్టికాహారం, తగిన మందులు వాడినట్లయితే జీవన ప్రమాణం మరింత మెరుగు పడుతుందన్నారు. అనంతరం ఎయిడ్స్ తో బాధపడుతున్న వారికి దాత పి. రఘునాథరావు ఇచ్చిన పౌష్టికాహారాన్ని రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ ప్రియదర్శిని డిపిఆర్ఓ డి.సాయిబాబా, యాక్సెప్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారాయణ మేనేజర్ ఎస్ గోవిందరావు డిడిఎస్ సూపర్వైజర్ కే.రవి తదితరులు పాల్గొన్నారు.

**స్పర్శ కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ పై అవగాహన**

జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లాలో స్పర్శ కార్యక్రమం చేపడుతున్నట్లు డి ఎల్ ఓ డాక్టర్ ఎంఎస్ వి కే బాలాజీ తెలిపారు.

# పేదల ఆత్మగౌరవం నిలబెట్టడానికే సంక్షేమ పథకాలు



**విజయనగరం:** మహిళలు, పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారు గర్వంగా తలెత్తుకొనేలా చేయడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ పథకాల ద్వారా మేలు జరిగిన ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గుర్ల మండలంలో ఆసరా సంబరాలను ఆయన మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, పారదర్శకతతో కూడిన పరిపాలనను అందిస్తున్నామని అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ, ఎటువంటి సిఫార్సులు, లంచాలకు తావులేకుండా నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. చెప్పింది చేస్తామని, చేసిందే చెప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ ఇంటికీ మేలు చేశామని, మీకు మేలు జరిగిందని భావిస్తే తమ ప్రభుత్వానికి అండగా నిలివాలని ఆయన కోరారు. ఆసరా, చేయూత తదితర పథకాల ద్వారా మహిళల ఆత్మగౌరవం రెట్టింపయ్యిందని చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలని, సగౌరవంగా తలెత్తుకోవాలన్ని గొప్ప లక్ష్యంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రానివారు ఒక్కరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. ఇంత ధైర్యంగా ప్రజలను అడగగలిగే పాలన తాము అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఊరికి త్రాగునీరు, సాగునీరు, రహదారులు, బడి, గుడి, వైద్యం అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల సంక్షేమం, వారి ఆరోగ్యం కోసం నిరంతరం తపన పడే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలబడాలని మంత్రి పిలుపునిచ్చారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తన పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. మహిళలను రుణభారం నుంచి విముక్తి చేసేందుకు అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద ఇప్పటికే మూడు విడతలుగా చెల్లించడం జరిగిందని, నాలుగో విడత క్రింద గుర్ల మండలంలో సుమారు 13వేల 707 మందికి రూ.8.76 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరుగుతోందని తెలిపారు. మహిళల సంతోషమే ముఖ్యంగా అన్నిట్లో వారికే అగ్ర తాంబూలం ఇస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు ఇంగ్లీషు మీడియం చదువుల కల నెరవేర్చడమే కాకుండా, వారు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. గుర్ల మండలంలో ఇంటింటికీ త్రాగునీరు, పంట పొలాలకు సాగునీరును అందించామని చెప్పారు. మిగిలిన ప్రాంతానికి కూడా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా సాగునీరు అందించేందుకు ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణకు దక్కుతుందని అన్నారు.

ఎంపిపి పొట్నూరి ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, పార్టీ నాయకులు కెవి సూర్యనారాయణరాజు, పొట్నూరి సన్యాసినాయుడు, మండల సమాఖ్య అధ్యక్షురాలు సన్యాసమ్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ బి.బంగారునాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఆర్‌డిఓ బి.శాంతకుమారి, ఎంపిడిఓ కల్యాణి, తాశిల్దార్ పద్మావతి, ఎపిఎం నారాయణరావు, పార్టీ నాయకులు బొత్స సందీప్, రెడ్డి మురళీధర్, పలిరెడ్డి శ్రీనివాసరావు, టి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మహిళా సంఘాలకు ఆసరా చెక్కును అందజేశారు.

# గిడ్డంగుల నిర్వహణకు కమిటీ ఏర్పాటు చేయాలి



**విజయనగరం:** జిల్లాలో అన్ని విభాగాల వద్ద ఉన్న గిడ్డంగుల నిర్వహణ కు, వినియోగానికి సంబంధించి పర్యవేక్షణ చేయడానికి జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అందుకోసం వెంటనే ప్రతిపాదనలను పంపాలని వ్యవసాయ శాఖ జె.డి. తారక రామారావు కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరు ధాన్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని , రైతులకు అవగాహన కలిగించి జిల్లాలో చిరుధాన్యాల సాగును పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది 4 వేల ఎకరాల్లో లక్ష్యంగా చేసుకోగా 2 వేల ఎకరాల్లో రాగి పంట వేయడం జరిగిందని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పంట సాగు తగ్గిందని జె.డి. తెలిపారు. ఎ ఎ బి చైర్మన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మొక్క జొన్న తో రైతులకు అధిక లాభాలు వస్తున్నాయని, రాగి లో హై ఈల్డ్ వెరైటీ ఇచ్చి ప్రోత్సహిస్తే గాని అంత లాభదాయకం కాదని అన్నారు. ఈ ఏడాది వరి దిగుబడులు గత ఏడాది కన్నా అధికంగా వచ్చాయని జె.డి. తెలుపగా ధాన్యం సేకరణ చక్కగా చేసి చెల్లింపులు కూడా వేగంగా జరగడం వలన రైతులు సంతోషంగా ఉన్నారని ఎ ఎ బి చైర్మన్ జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశం లో డి సి ఎం ఎస్ చైర్మన్ డా. భావన, డిసిసిబి చైర్మన్ చిన్న రామునాయుడు, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు రక్ష-జగనన్న ఆరోగ్య సురక్ష-ఎంపీపీ గోవింద్





**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ తెలిపారు. మంగళవారం నాడు మండలంలో కృష్ణాపురం గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ అప్పలనాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డికి పేదలంటే ఇష్టం కాబట్టే ఇంతటి మంచి కార్యక్రమం సాధ్యమైందని, గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీని పటిష్టం చేశారని,3256 వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. తాజాగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిపట్లు తెలిపారు.అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్యుల సూచనల మేరకు వైద్య కిట్లను వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది దేవిశ్రీ ప్రసాద్,ఈ కార్యక్రమంలో వైద్యసచివాలయ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, గ్రామ సర్పంచ్ వర్రె నూకి నాయుడు, కోపరెటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ జంపన అచ్చుతరామరాజు, కో అప్షన్ మెంబర్ సిద్ధ నూకేశ్వరరావు , సచివాలయం కన్వీనర్ పిన్నమరాజు రఘురామ రాజు,వైస్ ప్రెసిడెంట్ అమలకంటి మంగ, కొలగాని రమేష్ నాయుడు,కొలగాని నరసింగరావు , అమలకంటి నాగేశ్వరావు,నానాజీ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676